నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం • మార్కాపురం • బాపట్ల

శుక్రవారం 23 జనవరి 2026 పేజీలు 8




ప్రభుత్వాసుపత్రిలో నిర్మాణాలు పరిశీలించిన మంత్రి డాక్టర్ స్వామి

8 లో...



# డాక్టర్ పెరుగు వైద్యశాలను సందర్శించిన ఎంపి వైవి సుబ్బారెడ్డి





కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలో వైస్సార్సీపీ నాయకులు, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్ నూతనంగా నిర్మించిన సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి గురువారం సందర్శించారు నూతనంగా నిర్మించిన సాయికృష్ణ ఆసుపత్రిలో సౌకర్యాలు గురించి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ ను అడిగి తెలుసుకున్నారు .కరోనా సమయంలో కనిగిరి లో చేసిన సేవల గురించి వైవీ సుబ్బారెడ్డి కి వివరించారు .ఈ కార్యక్రమంలో వైవీ భద్రారెడ్డి,ఒంగోలు వైస్సార్సీపీ ఇంఛార్జి చుండూరి రవిబాబు,మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ,మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై.ఎం ప్రసాద్ రెడ్డి(బన్నీ),రాష్ట్ర కార్యదర్శిలు కెవి రమణారెడ్డి, వై.వెంకటేశ్వర రావు ,కెవి ప్రసాద్,మాజీ పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ వెంకయ్య,మాజీ ఏఎంసీ చైర్మన్ సరితా,మున్సిపల్ వైస్ చైర్మన్ ఉపులిశాంతి,మాణిక్యరావు, జడ్పిటిసి కస్తూరి రెడ్డి, గాయం బలరాంమి రెడ్డి, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, బొర్రా రెడ్డి, ఓకే రెడ్డి, జయ రాములు రెడ్డి, నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ నగేష్ , న్యాయవాది శ్రీనివాసుల రెడ్డి,యాకంటి శ్రీనివాసరెడ్డి, దాసరి మురళి, రామనబోయిన శ్రీనివాసులు, దేవరాజు, శేఖర్, తమ్మినేని సుజాత, సత్యవతి, మహేశ్వరి, షకీలా, సంఘ సుబ్బారెడ్డి, సిద్ధారెడ్డి, మండాది కృష్ణారెడ్డి , సుధాకర్ రెడ్డి, నాగూర్ బి, భారతి, నాయబ్ రసూల్, గురు ప్రసాద్, మోహన్ రెడ్డి ,భవనం కృష్ణారెడ్డి, పులి శీను, గంజి రవీంద్ర రెడ్డి, మణికంఠ రెడ్డి,కళ్యాణ్, మహేంద్ర, వెంకటేశ్వర్లు ,రమేష్ రెడ్డి, బొట్టు శీను, నరాల కొండారెడ్డి, మోడీ నారాయణ, గిద్ద తిరుపతయ్య, మేడి బోయిన నారాయణ , కొండయ్య, వెంకట కాశయ్య, తరితదులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల హరీష్‌పేటలో 9వ వార్డు కౌన్సిలర్ మల్లెల లలిత రాజశేఖర్ గార్ల కుమార్తె రాజకుమారి ఓణీలు వేడుక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొని, చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ ఛైర్మన్ మీంచాల సాంబశివరావు, వైస్‌చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, పట్టణ కౌన్సిలర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుక వాతావరణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది.



## పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్. మేనల్లుడు ప్రవీణ్ జన్మదినం సందర్భంగా దేవరపల్లి గ్రామానికి చెందిన దేవరపల్లి అర్చనకు కాలేజీ ఫీజు నిమిత్తం రూ.22000/ ఆర్థిక సహాయాన్ని తోకల కృష్ణమోహన్ గురువారం రోటరీ భవన్ లో అందజేశారు అర్చన కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని. రోటరీ సభ్యులు అర్చనను ఆశీర్వదించారు. అర్చన కుటుంబ సభ్యులు తోకల కృష్ణమోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు , కోశాధికారి పంబి సదానంద రెడ్డి, నాగభైరు శ్రీనివాసరావు, కొల్లా శివరామకృష్ణ ప్రసాద్ రోటరీ సభ్యులు కోట శ్రీనివాసరావు ,కొల్లా సుబ్బారావు, నాగు బడి సుబ్బారావు, అర్చన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కారంచేడులో 104 మెడికల్ క్యాంపు

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని కట్టమీద 104 మెడికల్ క్యాంపు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యులు డాక్టర్ సురేష్ బాబు మెడికల్ క్యాంపు నందు బీపీ షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 60 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని చలికాలం తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగాది నుంచి రాష్ట్రంలో 'పచ్చదనం': అనూరాధ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న ఉగాది (తెలుగు సంవత్సరాది)నుంచి ఆంధ్ర రాష్ట్రం లో 'పచ్చదనం'కార్యక్రమం అమలు జరపనున్నట్లు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనూరాధ అన్నారు. గురువారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ వచ్చే ఉగాది పర్వదినం నుంచి రాష్ట్రంలో కొత్త కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టనున్నారన్నారు.రాష్ట్రాన్ని 50 శాతం మేరకు పచ్చదనంతో నింపే విధంగా ఈ కార్యక్రమానికి సంబంధించి కీలక ఆదేశాలు ఇచ్చారని ఆమె పేర్కొన్నారు.రాష్ట్రంలోని అన్ని తీర ప్రాంతాల్లోనూ మొక్కలు నాటడంతో పాటు,అటవీ సంరక్షరణకు పెద్ద పీట వేయనున్నారన్నారు.దీనికి సంబంధించి కేంద్ర నిధులను వినియోగించుకోనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసిందని ఆమె తెలిపారు.ఉగాది నుండి ఉప ముఖ్యమంత్రి చేపట్టనున్న జనసైనికులు,వీర మహిళలు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు,ప్రభుత్వానికి అండగా నిలిచి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ఈ-నారీ, సీఆర్పీలకు శిక్షణ: ఏపిఎం లక్ష్మీనారాయణ




సిఎస్ పురం, మేజర్‌న్యూస్: పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం సీఆర్పీలను నియమించి ఈ-నారీ ప్రవేశపెట్టినట్లు వెలుగు ఎపియం యం. లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో సీఆర్పీలకు ఈ-నారీ వ్యవస్థపై పొదుపు సంఘాల గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులకు మహిళలకు అవగాహన కల్పించి శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశం నిర్వహించిన ఎపియం మాట్లాడు తూ పొదుపు సంఘాల ఖాతాలు లావాదేవీలు పారదర్శకంగా ఉండటానికి అదేవిధంగా పొదుపు సంఘాలను బలోపేతం చేయడానికి ఈ-నారీ,సీఆర్పీలను ఏర్పాటు చేసినట్లు ప్రతి పది గ్రూపులకు ఒక ఈనారీ,25గ్రూపులకు సీఆర్పీలు ఉండి యాప్ల ద్వారా పొదుపు గ్రూపుల లావాదేవీలు వివరాలు తెలియజేసి గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులకు అంశాలను అందించి మినిట్స్ పుస్తకాలు రాయడం చేసి పొదుపు సంఘాల బలోపేతం లక్ష్యంగా ఈనారీ, సీఆర్పీలు కృషిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎపియం లక్ష్మీనారాయణ, వెలుగు సిసిలు నారాయణమ్మ,మస్తాన్ రెడ్డి,కాశయ్య, విఓఏలు,గ్రూపుల సభ్యులు పాల్గొన్నారు.

## సాయి స్వాస్థ్య ఉచిత ఆరోగ్య కేంద్రం ప్రారంభం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సముద్రతీర ప్రాంత ప్రజలు సాయి స్వాస్థ్య ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగపర్చుకోవాలని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య మరియు అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణలు తెలిపారు. ఎల్వి ప్రసాద్( ఐ )ఆసుపత్రి వారి సౌజన్యంతో నిజాంపట్నం సంత బజార్ రోడ్డు తూనుగుంట్ల ఇంద్రగుప్తా కాంప్లెక్స్ నందు నూతనంగా నిర్మించబడిన సాయి స్వాస్థ్య ఆరోగ్య కేంద్రాన్ని వారు ఇరువురు కలసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఆధునికరమైన పరికరాలతో ఉచితంగా పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా రోగనిర్ధారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. ప్రతిరోజు ఈ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అందుబాటులో ఉంటు రోగులకు వారి సేవలు అందిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం ప్రముఖ పారిశ్రామికవేత తూనుగుంట్ల ఇంద్రగుప్త, నిజాంపట్నం టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఖాదర్ బాబు, నిజాంపట్నం వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు ఎం .నరేష్ యాదవ్, ముస్లిం మైనార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, కేసన మోహన్రావు, బాబురావు, మీరయ్య, నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం



దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణ లక్ష్యంగా దర్శి ఎస్ఐ మురళి పనిచేస్తున్నారు. మందుబాబులు చెత్త వచ్చినట్లుగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శివరాజ్ నగర్ బస్టాండ్ జూనియర్ కళాశాల ఆవరణలో పలు బహిరంగ ప్రదేశాలలో మున్సిపల్ సిబ్బందితో కలసి పరిశీలించారు మద్యం వ్యర్థాలను గమనించినచోట మున్సిపల్ సిబ్బంది, ప్రజలు తో ఒక చోటకు చేర్చి కాల్చివేశారు. మద్యం మత్తుతో తూలుతూ శాంతి భద్రతలకు ఆటంకం కలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా అసంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ మురళీ హెచ్చరించారు.



## కర్లపాలెం తహసీల్దార్‌గా కె.శ్రీదేవి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల తహశీల్దార్ గా కె.శ్రీదేవి గురువారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. కర్లపాలెం డిప్యూటీ తహశీల్దార్ గా పనిచేస్తున్న శ్రీదేవికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ శ్రేదేవిని తహశీల్దార్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.ఈ నేపథ్యంలో కర్లపాలెం తసీల్ధార్ గా పనిచేస్తూ బదిలీ పై వెళ్లిన షాకిర్ పాషా శ్రీదేవికి తహశీల్దార్ బాధ్యతలను అప్పగించారు. తసీల్దార్ గా బాధ్యతలు తీసుకొన్న శ్రీదేవి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. కర్లపాలెం మండలంలో పనులు పెండింగ్ లేకుండా చేయాలని తహశీల్దార్ ను ఆదేశించారు. వీరి వెంట ఆర్ ఐ మాధవ్ కిరణ్ ఉన్నారు

## 26న జిల్లా షూటింగ్ బాల్ ఎంపికలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా షూటింగ్ బాల్ సబ్ జూనియర్ బాలురు, బాలికల జిల్లా జట్టు ఎంపి కలు ఈనెల 26 న జరుగుతాయని బాపట్ల షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి పిట్టు నాగలక్ష్మి తెలిపారు. చీరాలలోని ఫ్రైడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉదయం 8 గం టలకు నిర్వహి ంచబడతాయని పాల్గొనే క్రీడాకారులు 01-04-2010 తర్వాత జన్మించి ఉండాలన్నారు. ఈ ఎంపికలలో పాల్గొన దానికి ఆసక్తి ఉన్నవారు తప్పనిసరిగా మీ ఆధార్ కార్డు జిరా క్స్, జనన ధృవీకరణ పత్రం జిరాక్స్ 4 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తీసుకురావాలని ఎంపికైన జట్టు ఫిబ్రవరి 14, 15 తేదీలలో పల్నాడు జిల్లా, సత్తెనపల్లి లో జరిగే 9వ ఆం ధ్రప్రదేశ్ అంతర్ జిల్లా షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్ 20 26లో పాల్గొంటుందని తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం ఈ ఫోన్ నెంబర్ ను సంప్రదించా లని 7702564 907, 97018 50310, 9618349 421 నాగలక్ష్మి కోరారు.

## విద్యార్థిని గీతికను అభినందించిన ప్రధానోపాధ్యాయులు

కొండేపి, మేజర్‌న్యూస్: మండలం లోని పెద్ద కండ్లకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని చింతగుంట్ల గీతిక వ్రాసిన వేదన అనే కవితల సంపుటిని రాష్ట్రస్థాయిలో ఎంపిక అయినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పఠాన్ మహబూబ్ ఖాన్ చింతకుంట్ల గీతను గురువారం నాడు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చింతకుంట్ల గీతిక తమ పాఠశాల విద్యార్థిని కావడం మనందరికీ గర్వకారణం అన్నారు ఈమె రచించిన వేదన అనే పుస్తకము ను రాష్ట్ర విద్యాశాఖ ఉత్తమ బాల సాహిత్య పుస్తకంగా గుర్తించి ఈ రచనను ప్రతి పాఠశాల గ్రంధాలయాలకు పంపించుటకు ఈ వేదన పుస్తకమును ఎంపిక చేయటం హర్షినియం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పెన్షన్ల పంపిణీ సిబ్బందికి అవగాహన

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పెన్షన్ పంపిణీ ఉద్యోగులకు అవగాహన సమావేశం నిర్వహించారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐవిఆర్ఎస్ కాల్స్ విధానంపై సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియదాసు మరియు జీఎస్డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పెన్షన్ పంపిణీ సమయంలో వచ్చే ఐవిఆర్ఎస్ కాల్స్‌కు ఎలా స్పందించాలి, లబ్ధిదారుల వివరాలను ఏ విధంగా ధృవీకరించాలి అనే అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పెన్షన్ పంపిణీలో ఎటువంటి తప్పులకు తావులేకుండా జాగ్రత్తలు వహించాలి. సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలి. నిర్ణీత సమయంలోగా పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు: ఎస్ఐ



పంగులూరు, మేజర్‌న్యూస్: బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జే పంగులూరు ఎస్సై వినోద్ బాబు అన్నారు. మండలంలోని రేణింగవరంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న తాగుబోతులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆయా ప్రదేశాల్లో మద్యం గ్లాసులను, మందు బాటిల్లను తీయించి ఆ ప్రాంతాన్ని వారిచేత శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై వినోద్ బాబు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు. మద్య మత్తులో ప్రమాదానికి గురై మీ కుటుంబానికి తీరని అన్యాయం చేయొద్దని హెచ్చరించారు. మరోసారి బహిరంగ ప్రదేశాల్లో మద్యం చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వినోద్ బాబు హెచ్చరించారు.

## 13 గ్యాస్ సిలిండర్లు పట్టివేత

జరుగుమల్లి మేజర్ న్యూస్ మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయ సమీపంలో ఆక్రమంగా అనాధికారికంగా అధిక ధరలకు గ్యాస్ సిలిండర్లు అమ్మకాలు చేపడుతున్నట్లు అజ్ఞాత వ్యక్తులు సమాచారం అందించడంతో ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ కే కాశి వారి వద్ద నుంచి 13 సిలిండలు స్వాధీనం చేసుకుని పట్టుబడిన సిలిండలను కొండేపి గ్యాస్ కంపెనీకి తరలించినట్లు ఆయన తెలిపారు వీరిపై కేసు నమోదు చేసి నట్లు ఆయన తెలిపారు.

# మధుర పద్య పెన్నిధి మల్లవరపు జాన్

### ఘనంగా మధురకవి జాన్ మాస్టారు శతజయంతి వేడుకలు



చీమకుర్తి మేజర్‌న్యూస్ : మధుర పద్యానికి పెన్నిధిగా మల్లవరపు జాన్ కవి నిర్వహించిన పాత్ర చీమకుర్తి కి దేశవ్యాప్త ఖ్యాతిని తెచ్చిందని ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.జవహర్ పేర్కొన్నారు. మధుర కవి ,భాషాప్రవీణ మల్లవరపు జాన్ మాస్టారు శత జయంతి ఉత్సవాలు ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.జవహర్ అధ్యక్షతన చీమకుర్తి క్రిస్టియన్ పాలెం నందు, ఐబి కొష్టం సెంటర్ నందు గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, బాపట్ల వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మొదటగా మధురకవి మల్లవరపు జాన్ మాస్టర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం ఉచిత మెగా మెడికల్ క్యాంపు ప్రారంభించారు .క్యాంపులో పలు ప్రాంతాల నుండి వచ్చిన 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎంతోమంది పట్టణ, పురప్రజలు ఉచిత ఆరోగ్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణయ్య మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త చలువాది బదరీ నారాయణలు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో విజయ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సిహెచ్ మీనా, డాక్టర్ పాలపర్తి వినోద్ కుమార్, టి.యాని మేరీ ప్రశాంతి మరియు డాక్టర్ సిహెచ్ కార్తీక్ పాల్గొని వైద్య సేవలుఅందించారు.కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు జాన్ మాస్టర్ కవిత్వ విశిష్టతను, ఔన్నత్యాన్ని గూర్చి తెలియజేశారు. కార్యనిర్వాహకులు విజయ హాస్పిటల్ బాపట్ల మేనేజింగ్ డైరెక్టర్ పాలపర్తి మనోజ్ కుమార్ మాట్లాడుతూ మధురకవి జాన్ శత జయంతి వేడుకలు చీమకుర్తి లో ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జానుడి – సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ అధ్యక్షులు వై.విజయకుమార్, కార్యదర్శి నూకతోటి రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఈర్ల కృష్ణారావు, కౌన్సిలర్లు పాటిబండ్ల గంగయ్య, టి బాబురావు మరియు పట్టణపుర ప్రముఖులు అభిమానులు, శిష్యులు, సాహిత్యాభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



సిఎస్ పురం, మేజర్ న్యూస్:జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా గురువారం సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండలస్థాయి వ్యాస రచన, చర్చ పోటీలు నిర్వహించారు. ఈసంద ర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీలో సిఎస్ పురం హైస్కూలుకు చెందిన బి.పుష్ప మొదటిస్థానం, అరివేముల హైస్కూలుకు చెందిన బి.ప్రవంతి రెండవస్థానం, కెజిబివి విద్యార్థిని కె.పూజ మూడవస్థానంలో రాణించి బహుమతులు అందుకున్నారు. అదే విధంగా చర్చావేదికలో సిఎస్‌పురం హైస్కూలు విద్యార్థి యం.రాహేలు మొదటి స్థానం, అరివేముల హైస్కూలు విద్యార్థి ఇ.మల్లీశ్వరి రెండవస్థానం, కెజిబివి విద్యార్థిని జి.హిమమహేశ్వరి మూడవ స్థానంలో రాణించి బహు మతులు అందుకోగా విద్యార్థులను పలు పురు అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసాబేగం, పలు పురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై చర్యలు: ఎస్ఐ

హనుమంతునిపాడు మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని హనుమంతుని పాడు నందు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కాలీ బాటిల్స్ గుర్తించి పంచాయతీ కార్మికులు మరియు స్థానిక ప్రజల సహకారంతో బహిరంగ మద్యపాన స్థలాలను శుభ్రం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సామాజిక దురాచారాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీసులు పాల్గొన్నారు.

## ఏటిఎం, మోడల్ అమలు ద్వారా రైతులకు నిరంతర ఆదాయం

టంగుటూరు మేజర్‌న్యూస్: ఏటియం, మోడల్‌ను రైతులు అమలు చేయడం ద్వారా రైతులు నిరంతర ఆదాయము పొందవచ్చునని ఆంధ్రప్రదేశ్ రైతు సాధికారిక సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శుభాషి ని పేర్కొన్నారు. మండలంలోని ఎం, నిడమలూరు గ్రామంలో గురువారం జిల్లాస్థాయిలో ట్రైనీ ఐ.సి, ర్, పి లకు ఐదు రోజుల శిక్షణలో భాగంగా మూడవరోజు క్షేత్ర సందర్శన మండలంలోని ఎం, నిడమలూ రు గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెనగ పంటలో అంతర పంటలుగా ఆవాలు, ప్రొద్దు తిరుగుడు వంటి పం టలను సాగు చేయడం ద్వారా పచ్చ పురుగు సమస్యను సహజముగా నియంత్రవచ్చని తెలిపారు. ఏ.టి, యం, మోడల్ అమలు చేయడం ద్వారా రైతులు నిరంతర ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు.

**నోటీసు**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), రేపల్లె వారి కోర్టులో ఇ.పి.నెం.36/2025 ఇన్ ఓ.యస్.169/2024**

బిట్వీన్: మందే బాబురావు, డి.హెచ్.ఆర్

అండ్

కన్నా రాజేంద్రప్రసాద్, జె.డి.ఆర్

టు

కన్నా రాజేంద్ర ప్రసాద్, తండ్రి అర్జున్, నివాసం రమణ నగర్, సినిమా హాల్ దగ్గర, నిజాంపట్నం గ్రామం మరియు మండలం, బాపట్ల జిల్లా, రేపల్లె జె.సి.జె.. జె.డి.ఆర్

డి.హెచ్.ఆర్ మీపై పై నెంబరు గల ఇ.పిను ఆర్డరు 21, రూలు 37 ఆఫ్ సి.పి.సి ప్రకారం దాఖలు చేసి అందు పై మీకు అనేక సార్లు నోటీసు జారీ చేసినను, మీరు బుద్దిపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, మీకు పేపర్ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారు నోటీసులు తెలిజేయ నిమిత్తం ది.30-01-2026కు వాయిదా అయివున్నది. కావున సదరు ది.30-01-2026వ తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ తరుపు ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి, మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది: 30-01-2026**

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

**టి.ఆనంద శ్రీనివాసరావు,**

**డి.హెచ్.ఆర్ తరుపు న్యాయవాది, గుంటూరు,**

**ఫోన్ నెం. 8106931189.**



# పొగాకు బ్యారెన్ దగ్ధం: రూ.7 లక్షలు నష్టం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: అగ్నిప్రమాదం జరిగి రెండు జంట పొగాకు బ్యారెన్‌లు దగ్ధమై రైతుకు రూ.7లక్షలు నష్టం వాటిల్లిన సంఘటన గురువారం నాగులుప్పలపాడు మండలంలోని బి.నిడమానూరు గ్రామంలో జరిగింది.వివరాల్లోకివెళితే గురువారం ఉదయం ప్రమాదవశాత్తు మొద్దు గొట్టంపై కర్రలు జారిపడి పొగాకు రైతు దాక అంజిరెడ్డికి చెందిన బ్యారన్‌కు నిప్పంటుకుంది. ఒక్కసారిగా పెద్దమంటలు రావడంతో స్థానికులు అప్రమత్తం అయ్యారు. హుటాహుటిన ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. కానీ అప్పటికే బ్యారన్‌లోని పొగాకు మొత్తం పూర్తిగా కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది చొరవతో ప్రక్కనే ఉన్న జంట బ్యారెన్ లోకి మంటలు వ్యాపించేలోపు కొంతమేరకు గ్రామస్థుల సహాయంతో పొగాకును బయటకు తీశారు. కానీ ఫలితం లేకుండా పోయింది. ఒక బ్యారెన్ పూర్తిగా దగ్గమైపోగా రెండవ బ్యారెన్ స్వల్పంగా ఆర్థిక నష్టం వాటిల్లినట్లు రైతు అంజిరెడ్డి తెలిపారు.అయితే ఆ రెండు జంట బ్యారెన్లు అద్దెకు తీసుకున్న సన్నకారు రైతు ఇప్పటికే అప్పులు చేసి పొగాకు పండించామని,ఈ సమయంలో చేతికి రావాల్సిన పొగాకు పంట తమ కళ్ళముందే కాలిపోవడంతో రైతు మొఖంలో నిరుత్సాహం ఏర్పడింది. ఈ సందర్భంగా బ్యారెన్ యజమాని దాక అంజిరెడ్డి మాట్లాడుతూ రెండు బ్యారెన్లను అదే గ్రామానికి చెందిన వద్దిముక్కల స్టీవెన్ కు అద్దెకు ఇచ్చినట్లు తెలిపారు. అందులో ఒక బ్యారెన్ తోపాటు అందులో ఉన్న పొగాకు పూర్తిగా దగ్ధమైందన్నారు. మరో బ్యారెన్ మాత్రం మంటలు వ్యాపించడంతో అప్రమత్తమైన స్థానికులు పొగాకును ప్రక్కకు తీసేశారన్నారు. ఈ మేరకు స్వల్పంగా ఆర్థిక నష్టం జరగగా మొత్తం రెండు జంట బ్యారెన్ లపై అక్షరాల రూ.7లక్షలు ఆర్థిక నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించాలి: ఎమ్మెల్యే

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని వేమూరు శాసనసభ్యులు మాజీ మంత్రి టిడిపి పొలిట బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరులోని ఎన్టీఆర్ ప్రైవేట్ కు వద్ద లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహణ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ పురవేదిక వద్ద పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని స్థానిక నాయకులను ఆదేశించారు. వేదిక వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటుకు ఇతర సేవా కార్యక్రమాల నిర్వహణకు తీసుకోవలసిన చర్యలను సూచించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులతో ఏర్పాట్లు గురించి చర్చించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. ఐదు మండలాల నందలి గ్రామాలలో యువ నేత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. పలు సేవా కార్యక్రమాలను, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వేమూరులో ఉదయం ఎనిమిది గంటల నుండి రక్తదాన శిబిరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల నుండి యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్ఫూర్తిదాయకంగా రక్తదానాన్ని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలంటూ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా యువ నేత లోకేష్ జన్మదిన వేడుకలను సేవా భావంతో అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉండే విధంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు గాజుల వెంకటసుబ్బయ్య, కొల్లూరు నాగ శ్రీధర్, శివారెడ్డి, మన్నె పసి, తదితరులు పాల్గొన్నారు.







## దామచర్ల రామారావు చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి స్వామి

జరుగుమల్లీ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దావగూడూరు గ్రామానికి చెందిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి దామచర్ల రామారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు అయితే గురువారం స్వగ్రామంలో దశా దిశా కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం కు రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని దామచర్ల రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు వీరి వెంట మాజీ సర్పంచ్ చదలవాడ బ్రహ్మేంద్రం చిలుకూరు పాడు టిడిపి నాయకుడు ఆరికట్ల రమణయ్య పాల్గొన్నారు.

## పార్లమెంట్ నియోజకవర్గంలో మెరుగైన వైద్యసేవలు: ఎంపి తెన్నేటి



బాపట్ల, మేజర్‌న్యూస్: పార్లమెంట్ నియోజకవర్గం లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, లోక్ సభ ప్యానల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, వినతి మేరకు. కేంద్రం రూ102.336 కోట్ల భారీ నిధులతో 260 కొత్త ఆరోగ్య కేంద్రాలను నిర్మాణానికి కేంద్రం ఆమ్వాదం తెలిపినట్లు ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## స్వర్ణ ఎంపిడివో కార్యాలయానికి నూతన ప్రింటర్



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మండలం పరిధిలోని స్వర్ణ గ్రామ ఎంపీడీవో కార్యాలయములకు నూతన ప్రింటర్లు ను గురువారం యంపిడివో బి.బాబురావు పంపిణీ చేశారు. గతంలో ఇచ్చిన ప్రింటర్లు పాడై పని చేయకపోవడం తో వాటి స్థానంలో రాష్ట్ర స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు శాఖ ప్రింటర్లను సరఫరా చేయగా వాటిని అప్పికట్ల, అడవి-1, గుడిపూడి, ఈతేరు, బేతపూడి, వెదుళ్ళపల్లి, మూలపాలెం, నరసాయపాలెం స్వర్ణ గ్రామ కార్యాలయాలకు పంపిణీ చేశారు. త్వరలో మరికొన్ని స్వర్ణ గ్రామ కార్యాలయాలకు నూతన కంప్యూటర్లు కూడా వస్తాయని సాంకేతిక పరిజ్ఞానం తో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బంది కి యంపిడివో సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల స్వర్ణ గ్రామం అధికారి పల్నాటి శ్రీరాములు, డిప్యూటీ ఎంపిడివో జి.రామకృష్ణ, పరిపాలన అధికారి చక్రధరరావు పాల్గొన్నారు.



## రోడ్డు అభివృద్ధికి సహకరించిన ఏడిఈకి సత్కారం

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం గ్రామంలోని స్థానిక చేనేతల వీధిలో రోడ్డు అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి సహకరించిన విద్యుత్ శాఖ ఏడీఈ పెరుగు శ్రీనివాసరావును గురువారం గ్రామస్తులు సత్కరించారు. స్థానికుల కోరికను గుర్తించి, రోడ్డు అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభం మార్పునకు ఏడీఈ పెరుగు శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకుని అవసరమైన చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సూచనల మేరకు ఈ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా నాసిక వీరభద్రయ్య ఆధ్వర్యంలో ఏడీఈ పెరుగు శ్రీనివాసరావును దృశ్యాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్య బాలరాముని వార్షిక వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఐలాండ్ సెంటర్లోని శ్రీ కాళికా వీర భద్రస్వామి ఆలయం వద్ద రామలింగం బ్రదర్స్ సిస్టర్స్, గ్రామస్తుల ఆధ్వర్యంలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారామలక్ష్మణులకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి, టీడీపీ నాయకులు బోజరాజు లు అన్న దానం ప్రారంభించారు. 4 వేల మంది భక్తులకు అన్న ప్రసాదంను అందించారు. ఈ కార్యక్రమంలో రామలింగం కృష్ణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కుంచాల పద్మావతి, అనోది కొటేశ్వరమ్మ, బాల లీలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆడవులదీవిలో వైభవంగా శోభయాత్ర

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అడవులదీవిలోని అభయాంజనేయ స్వామి విగ్రహము నుంచి మెయిన్ సెంటర్ మీదగా ఊరు శివార్లోని పెట్రోల్ బంక్ వరకు బైకు ర్యాలీతో శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.

## గిరిజన ప్రజలకు ప్రత్యేక పిజిఆర్ఎస్: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



బాపట్ల జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు మరియు గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల కు మరియు గిరిజనుల సమస్యలను పరిష్కరించుటకు ప్రతినెలా చివరి శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రజా సమస్యల పరిస్కార వేది ద్వారా అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక పి జి ఆర్ ఎస్ లో విభిన్న ప్రతిభావంతు లు గిరిజనులు తమ సమస్యల అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేసి సమస్య లు పరిష్కరించుకోవచ్చునని, ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రాధాన్యం: కలెక్టర్ వినోద్‌కుమార్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

విద్యార్థుల సంక్షేమమే ప్రాధాన్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అన్నారు. బాపట్లలోని ప్రభుత్వ ఎస్సీ సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం, సమీకృత ఎస్టీ బాలికల వసతి గృహాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల భవన సముదాయాన్ని ఆయన పరిశీలించారు. ఎస్సీ సంక్షేమ బాలికల కళాశాల గృహంలో వసతులను అడిగి తెలుసుకున్నారు. 100 మంది విద్యార్థినీలకు గాను, 78 మంది విద్యార్థినీలు ఉండడంపై ఆరా తీశారు. వంటగది, మరుగుదొడ్లు, భోజనశాల, ఆర్వో ప్లాంట్, నీటి పైపులైన్ల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థుల కొరకు ప్రభుత్వం కేటాయించిన క్రీడా కిట్లు, ఆట వస్తువులన్నింటిపై ఆరా తీశారు. గతేడాది విద్యార్థినీలకు కేటాయించిన ఏకరూపుదుస్తులు, దుప్పట్లు, బెడ్ షీట్లపై సంబంధిత వసతి గృహం సంక్షేమ అధికారిని డి.రాహేలును వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భోజనం తయారీకి సిద్ధంగా ఉంచిన బియ్యం, కూరగాయలు, కందిపప్పు, చింతపండు, నిత్యవసర వస్తువుల నాణ్యత, వంట సామగ్రిని ఆయన పరిశీలించారు. బాలికల సంక్షేమ వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. సమీకృత ఎస్టీ బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అపరిశుభ్రంగా ఉండడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. 108 మంది విద్యార్థినీలకు గాను, 60 మంది విద్యార్థినీలే ఉండడం ఏమిటని ఆరా తీశారు. చిన్నపిల్లలు వసతి పొందే ప్రాంతాన్ని ఇలాగే ఉంచుతారా అని సిబ్బందిని నిలదీశారు. భోజనశాల కిటికీలు తుప్పు పట్టి ఉండడం, వాటిని తెరవకపోవడం ఏమిటని ప్రశ్నించారు. వాడకుండా నిల్వ ఉంచిన బంకర్ కాట్ లను తుప్పు పట్టి ఉండడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. సక్రమంగా పర్యవేక్షణ లేకపోతే విద్యార్థులు ఎలా చదువుకుంటారని నిలదీశారు. మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా, విద్యార్థులకు రుచిగా భోజనం వండి పెడుతున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలకు మంజూరైన కాస్మోటిక్స్, నిత్యవసర సరుకులను పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ బాలికల వసతి గృహానికి ప్రహరీ గోడ అవసరమన్నారు. విద్యార్థినీలకు ట్యూటర్ ను నియమించాలని, దోమల మెష్ ఏర్పాటు చేయాలని సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారిని వనిజ కలెక్టర్ ను కోరారు. వసతి గృహ సంక్షేమ అధికారులు విధుల పట్ల నిర్లిప్తంగా ఉండరాదని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేస్తున్న సమాచారాన్ని అందుకున్న ఆర్డిఓ పి గ్లోరియా, ఎస్సీ సంక్షేమ సాధికారత జిల్లా ఇన్చార్జి అధికారి కె.సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అబ్బులు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్ షాలీమా హటాహుటినా అక్కడకు చేరుకున్నారు.






# కలెక్టరేట్లో నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

**జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులుతో కలిసి అధికారులతో సమీక్ష**
**ఈ నెలాఖరులోపు పనులను పూర్తి చేయాలని ఆదేశం**
**పురోగతిని వివరించిన అధికారులు.**

స్థానిక కలెక్టర్ కార్యాలయంలో చేపట్టిన నిర్మాణ పనులను ఈనెలాఖరులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. గురువారం ఆయన ఈ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను జాయింట్ కలెక్టర్.పులి శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ఈ పనుల పురోగతిని అధికారులు ఆయనకు వివరించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి .విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ హాజరయ్యారు. అన్న క్యాంటీన్ల ద్వారా అందుతున్న సేవలు, మహిళలపై నేరాలు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల కట్టడి, మున్సిపాలిటీల ద్వారా అందుతున్న సేవలు, పారిశుధ్య నిర్వహణ, వివిధ సంక్షేమ హాస్టళ్ళలో సదుపాయాలపై సమీక్షించారు.

**ముమ్మరంగా ఏర్పాట్లు**

గణతంత్ర దిన వేడుకలు జరిగే ఎస్.వి.కె.పి. కళాశాల మైదానాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. వేడుకల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లలో ఇలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లా ఆవిర్భావం తర్వాత నిర్వహించే మొదటి వేడుకలు చరిత్రలో నిలిచిపోయేలాగా ఉండాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని కూడా వారు పరిశీలించారు. 26వ తేదీ సాయంత్రం అక్కడ జరిగే తేనీటి విందుకోసం ఏర్పాట్లపైనా వారు చర్చించారు.

**కలెక్టరును కలిసిన ఎమ్మెల్యే, ఎరిక్షన్ బాబు.**

మార్కాపురం ఎమ్మెల్యే.కందుల నారాయణరెడ్డి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఆయనతో చర్చించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు కూడా కలెక్టర్ ను కలిశారు. స్థానిక అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.

## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న గొట్టిపాటి లక్ష్మీ



దర్శి మేజర్న్యూస్: నియోజక వర్గంలోని పలు అభివృద్ధి కార్యక్ర మాలలో టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం పాల్గొంటా రని దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న తెలిపారు ఉదయం: 11.00 గంటలకు దర్శి పట్టణం, అద్దంకి రోడ్డు లోని మినీ స్టేడియం పనులను పునః ప్రారంబించుట, 11.30 తూర్పు వెంకటాపురం గ్రామంలో నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తారు. 12.00 లకు దర్శి లోని టిడిపి కార్యాలయం వద్ద రాష్ట్ర ఐ.టి., విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా తెలుగు తమ్ముళ్లు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసే కార్యక్రమములో పాల్గొంటారు . అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులు పంపిణి చేస్తారు. 5.00 తూర్పు వీరయపాలెం గ్రామం లో డ్రైన్స్, సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తారు. ముండ్లమూరు మండలం, రెడ్డి నగర్ నుండి బసవపురం గ్రామానికి ఇటీవల మంజూరైన 190.00 లక్షల రూపాయల బి.టి. రోడ్డు కు శంకుస్థాపన చేస్తారని పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న తెలిపారు.

# టిడిపి ప్రజా పభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమం




**టిడిపి నేత కామనబోయిన**

సిఎస్ పురం,మేజర్ న్యూస్,,రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం పరిపాలనలో అన్నివర్గాల ఆర్థిక సంక్షేమ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండల తెలుగుయువత అధ్యక్షుడు, చెర్లోపల్లె సర్పంచ్ కామనబోయిన ఆర్.వెంకటస్వామి అన్నారు.గురువారం రాష్ట్రప్రభుత్వం పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశుఆరోగ్య శిబిరాన్ని వెంకటస్వామి ప్రారంభించారు.ఈసందర్భంగా డిజిపేట పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ అధ్వర్యంలో పశువైద్య సిబ్బంది పశువులకు జీవాలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి టీకాలు,ముందస్తు వ్యాధినివారణ మందులు అందజేసి పశుపోషకులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను డాక్టర్ మునీర్ వివరించారు. అనంతరం సర్పంచ్ కామనబోయిన, పలువురు నాయకులు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అన్నివర్గాల సంక్షేమాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు అందులో భాగంగా పశురైతుల ఆర్థిక సంక్షేమానికి ప్రత్యేకంగా కృషిచేసి గ్రామాల్లో ఉచితంగా పశువులకు జీవాలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మునీర్, కామనబోయిన వెంకటస్వామి, కుక్కల వెంకటాద్రి, గుజ్జుల తిరపతయ్య, కేతనబోయిన తిరపతయ్య,ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ సూర్యప్రకాష్, పశువైద్యసిబ్బంది, పశు, జీవ పోషకులు పాల్గొన్నారు.




# ఓఎంసిలో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డిపార్ట్మెంట్ ఏజన్సీ (ఐటిడిఏ)వారు ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని కమిషనర్ కె వెంకటేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సెంటర్లో ఆధార్ కార్డులేని గిరిజనులకు ముందుగా కొత్త ఆధార్ కార్డులు నమోదు చేయబడతాయని ఈసందర్భంగా కమిషనర్ పేర్కొన్నారు. ఇతరులు కూడా ఆధార్ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. కొత్త ఆధార్ కార్డులు, బాల ఆధార్, ఫోన్ నెంబర్ అప్డేట్, పేరు మార్పులు, చిరునామా మార్పులు, పుట్టిన తేదీల మార్పులకు సంబంధించిన సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ వారి తరుపున పాద్యమి సొల్యూషన్స్ మేనేజర్ ఎస్ మహేష్, టెక్నికల్ టీం మెంబర్స్ రాకేష్, ఆసిఫ్, ఆపరేటర్ కె కళ్యాణ్ రెడ్డి, ఒంగోలు కార్పొరేషన్ మేజేజర్ పి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## రూ.24.22 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

చీమకుర్తి, మేజర్న్యూస్: సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు 46 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజురైనా 24,22,913 లక్షల రూపాయల సిఎం ఆర్ఎఫ్ చెక్కులను మండల నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,పార్లమెంట్ నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గస్థాయి పోటీల్లో కెజిబివి విద్యార్థినుల జోరు

**వ్యాసరచన, డిబేట్ పోటీల్లో అమూల్య, నందిని ప్రతిభ**
**బహుమతులు అందజేసిన ఎంఈఓలు ఆంజనేయులు, వెంకటభాస్కర్, ఇందిరాప్రసాద్**



పుల్లలచెరువు, మేజర్న్యూస్: జాతీయ జల దినోత్సవం (నేషనల్ వాటర్ డే) పురస్కరించుకుని నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ (కెజిబివి) విద్యార్థినులు ఘన విజయం సాధించారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు మండల విద్యాశాఖాధికారులు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.నీటి సంరక్షణపై నిర్వహించిన వ్యాసరచన, డిబేట్ పోటీల్లో కెజిబివి విద్యార్థినులు తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు.సీనియర్స్ విభాగంలో జరిగిన వ్యాసరచన మరియు డిబేట్ పోటీల్లో ఎస్.అమూల్య అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. అలాగే, జూనియర్స్ విభాగంలో నిర్వహించిన డిబేట్ పోటీలో 9వ తరగతి విద్యార్థిని ఎం.నందిని తృతీయ బహుమతి సాధించి మెప్పించింది. విజేతలుగా నిలిచిన అమూల్య,నందినిలకు ఎంఈఓలు ఆంజనేయులు, వెంకట భాస్కర్, మరియు ఇందిరా ప్రసాద్లు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని,నీటి పొదుపు వంటి అంశాల్లో బాధ్యతగా మెలగాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ చాటి పాఠశాలకు కీర్తి తెచ్చిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాశవాని, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.



## రేగిచెట్లపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన బొల్లా

పామూరు, మేజర్న్యూస్: ఏళ్లుగా అంతర్గతంగా ఉన్న రహదారికి శాశ్వత పరిష్కారం దిశగా మండలం లోని రేగిచెట్లపల్లి గ్రామంలో గురువారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు ప్రారంభించారు. గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) పథకం కింద 10 లక్షల నిధులతో మంజూరైన పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డుతో గ్రామంలో రాకపోకలు సులభమై వర్షాకాలం లో ఎదురయ్యే సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న వరికుంట్ల అనిల్ దంపతులు

పొదిలి, మేజర్‌న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు గురువారం దర్శించుకున్నారు. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ మరియు డ్రమ్స్ వాయిద్యకారుడు శివమణితో కలిసి వారు స్వామివారిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ వెలుపల మీడియాతో మాట్లాడిన అనిల్, శ్రీవారి కృపతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, వారి నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. మ్యూజిక్ డైరెక్టర్ శివమణితో కలిసి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మార్కాపురం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. ఆలయ పండితులు అనిల్ దంపతులకు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డిని కలిసిన వైకాపా నేతలు



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా కనిగిరి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డిని పొదిలికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కనిగిరిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కె.వి. రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వై.వి. సుబ్బారెడ్డి నాయకులతో కలిసి నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆరా తీశారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర వాలంటరీ విభాగం కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వై. వెంకటేశ్వరరావు, వైకాపా మాజీ మండల అధ్యక్షులు జి. శ్రీనివాసులు, ఆర్యవైశ్య యువ నాయకులు తాతా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలు

కొండేపి మేజర్‌న్యూస్: 16వ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొండపి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాల విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ వృకత్వ పోటీలను స్థానిక శాంతినికేతన్ హైస్కూల్‌లో గురువారం నాడు నిర్వహించడం జరిగింది. అందులో భాగముగా గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు మెమోంటులు, సర్టిఫికెట్లతో ఆ మండలాల విద్యా శాఖ అధికారుల సమక్షంలో కొండపి మండల తహశీల్దార్ శ్రీ శీలం శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా తాశీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థులు శుక్రవారం జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలియజేశారు ఈకార్యక్రమంలో ఆరు మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానాన్ని విజయవంతం చేయండి



పామూరు, మేజర్‌న్యూస్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కనిగిరి అమరావతి ప్రాంగణంలో నిర్వహించనున్న మెగా రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు పిలుపునిచ్చారు కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని వేడుకగా కాకుండా సేవా దినంగా జరుపుకోవాలన్నారు. రక్తదానం అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడే మహత్తర సేవ అని రక్తదాన కార్యక్రమంలో మండలం ఆదర్శంగా నిలిచేలా ప్రతి పసుపు కార్యకర్త బాధ్యతగా తీసుకొని అధిక సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేసి తెలుగుదేశం పార్టీ సేవా మనసును ప్రజల్లో మరింత బలంగా చాటాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల మాజీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పాలపర్తి వెంకటేశ్వర్లు, పాలపర్తి రమణయ్య, ఇర్రి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



గిద్దలూరు మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని రాచర్ల, కొమరోలు, అర్ధవీడు, బి.పేట, కంభం మండలాలలోని ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలల నందు చదువుతున్న 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్ టి యు ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ను గౌరవ మార్కాపురం జిల్లా ఎస్ టి యు ఏపీ జిల్లా అధ్యక్షులు టి.కె.యస్ ప్రసాద్ సౌజన్యంతో యు.పి. నరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆర్థికసహకారంతో 1,50,000/- విలువ కలిగిన దాదాపు 2000 ఎస్‌టియు ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.యర్రయ్య, మార్కాపురం జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ దేశా నాయక్ ముఖ్య అతిథులుగా హాజరుకావడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల ఎస్ టి యు ప్రధాన బాధ్యులు పాల్గొనడం జరిగినది.. ఈ సందర్భంగా ఆయా మండలలాలో స్టడీ మెటీరియల్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎస్ టి యు ఏపీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పొదుపు గ్రూపులను అభివృద్ధి పరచాలి: ఎపిఎం సైమన్




కురిచేడు మేజర్‌న్యూస్: కురిచేడు మండలం నందు గల అన్ని గ్రామాలలోని మహిళ సంఘాలు నిర్వహించే గ్రూపులను బలోపేతం చేయాలని కురిచేడు మండల ఎపిఎం అనుపర్తి సైమన్ గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వివోఏలకు సూచించారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో గురువారం ఈసారి సిఆర్‌పిలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కురిచేడు మండల ఏ.పీ.ఎం సైమోను మాట్లాడుతూ గ్రామాలలో మహిళ పొదుపు సంఘాలను బలోపితం చేసేందుకు పది సంఘాలకు ఈబి నారి పేరు మీద మహిళలను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇచ్చి పొదుపు ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే విషయాల పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. మండలంలోని అన్ని మహిళా సంఘాలకు జీవనోపాదులకు సంబంధించి పదిమంది ఉన్న సంఘాలలో చదువుకున్న వారు ఉంటే ఏ విధంగా రికార్డు రాయాలో వివరిస్తామని, ఈబి నారీలు పొదుపు గ్రూపులకు సంబంధించిన రికార్డులు లాభాలు లోపాలు లేకుండా సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళా సంఘ లీడర్స్, మహిళ అధ్యక్షులు వివో ఏ లు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి: ఎంపిపి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని పాటిమీద పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో కనీస వసతులు కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడారు. మధ్యాహ్నం భోజనం మెనూ తప్పని సరిగా పాటించాలని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన మంచినీరు విద్యార్థులకు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కూడల అంజలి మాలకొండయ్య, కూడల ఎలమంద, చీదర్ల శేషు, అంజయ్య, ప్రధానోపాధ్యాయుడు ఎస్ కె శిలా ర్, ఉపాధ్యాయులు ఎస్ వి సంజీవి, ఆర్ ఎన్ శివకుమారి, ఎం విజయలక్ష్మి, వాకా కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.



## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం: సిడిపిఓ

కొలిశపాడు మేజర్‌న్యూస్: 18సంవత్సరాల లోపు బాలికలకు 21 సంవత్సరంలోపు యువకులకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఆ విధంగా వివాహాలు చేసిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు చేపడతామని సిడిపిఓ ఎం ఎలిజిబెత్ రాణి అన్నారు. కొరిశపాడు లోని సిడిపిఓ ఆవరణలో బాల్య వివాహాలు నేరమని అందుకు సంబంధించిన గోడ పత్రికను ఆమె ఆవిష్కరించారు బాల్యవివాహాలు చేసిన ప్రోత్సహించిన తల్లిదండ్రులపై మధ్యవర్తులపై కూడా కేసులు నమోదు చేస్తారని ఆమె వివరించారు బాల్య వివాహాలకు సంబంధించి సమాచారం ఏమైనా ఉంటే 1098 హెల్ప్ లైన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు సూపర్వైజర్లు కే రమాదేవి పద్మజ ఇందిరా లు పాల్గొన్నారు

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



సంతమాగులూరు మేజర్‌న్యూస్:మండలంలోని ఏల్చూరు కస్తూర్బా గాంధీ పాఠశాలలో సుమారు 290మంది విద్యార్థినులకు నరసరావుపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది శ్రీ గిరిరాజు నాగేశ్వరరావు తన తండ్రి శ్రీగిరి రాజు కోటేశ్వరరావు జ్ఞాపకార్థం. దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీకోటేశ్వరరావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## రెవెన్యూ జట్టుకు ఎన్టీఆర్ స్మారక కప్పు



పామూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని నర్రమారెళ్ళ పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ స్మారకంగా రెవెన్యూపోలీస్ అధికారుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ శాఖల మధ్య ఐక్యతకు, స్నేహభావానికి ప్రతీకగా నిలిచింది. గ్రామీణ క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు అధికారుల మధ్య సమన్వయం మరింత బలపడాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్‌లో రెవెన్యూ అధికారుల జట్టు విజయం సాధించి విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్ వాసుదేవరావు, రెవెన్యూ సిబ్బంది, ఎన్టీఆర్ స్మారక ఆటల పోటీల నిర్వాహకులు పోక నాయుడు, గుంటుపల్లి చిన్న చెంచయ్య, గుంటుపల్లి చించురామయ్య పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పసుపుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా పశు వైద్యాధికారి డాక్టర్ కాశీ విశ్వనాథ్ రెడ్డి అన్నారు. మండలం సుంకరవారి పాలెం గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణను లక్ష్యంగా ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మారెళ్ళ పశువైద్యాధికారి డాక్టర్ కాశీ విశ్వనాథరెడ్డి పాల్గొని గొర్రెలు, మేకలకు ఉచితంగా నత్తల నిర్మూలన మందులను పంపిణీ చేశారు. అలాగే గొర్రెల ఆరోగ్య సంరక్షణపై రైతులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఎ. హెచ్. ఎ వర కుమార్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక వెబ్‌సైట్: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వైద్యశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్‌సైట్ www.districtadministratioఅను రెండు రోజుల్లో పూర్తి చేసి, జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాలు, పాఠశాలలు, వైద్యశాలలు, వసతి గృహాలకు అవసరమైన ఫర్నిచర్, కంప్యూటర్లు, ఫ్యాన్లు, దుప్పట్లు, పుస్తకాలు తదితర వివరాలను పెండింగ్ అవసరాలుగా వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. వెబ్‌సైట్‌లో నమోదైన అవసరాలను పరిశీలించిన అధికారులు లేదా దాతలు స్వచ్ఛందంగా సహకరించే విధంగా ఈ వేదిక ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలోని అన్ని శాఖలను అనుసంధానిస్తూ ప్రజలకు అనుకూలంగా వెబ్‌సైట్‌ను రూపొందించాన్నారు.. ఈ సమావేశంలో సచివాల యాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, జిల్లా ఐటీ మేనేజర్ లక్ష్మీవెంకట గోపీనాథ్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌తో పాటు, జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొబిషన్ అధికారి నరేష్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదంలో 5 లక్షల ఆస్తి నష్టం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ఎస్.బి.ఐ పర్చూరు రోడ్డు బ్రాంచ్‌కు సమీపంలో షేక్ ఇబ్రహీం ఇంటిలో అగ్ని ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని బాధితులు తెలిపారు. మూడో అంతస్తులో నుండి కిందికి వచ్చి పక్కింటి వారితో మాట్లాడుతుండగా ఒక్క సారిగా ఇంటిలో నుండి దట్టమైన పొగలు వ్యాపించాయి. చుట్టుపక్కల వారు మంటలను ఆర్పారు. ఇంట్లో వస్తువులు అన్ని అగ్నికి ఆహుతయ్యాయి. ఇంట్లో ఉన్న 2,14,000 నగదు, ఇంట్లోని బీరువా, మంచం, ఏ.సి, బట్టలు, ఫర్నిచర్ మొత్తం అగ్నికి ఆహుతైంది. సుమారు 5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది. ఇబ్రహీం కట్టుబట్టలతో దంపతులు మిగిలిపోయారు.



## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో 19 నుంచి 30 వరకు జరుగు పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసికోవాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం కొత్తనందయపాలెం, సమ్మెటవారి పాలెం గ్రామాలలో జరుగుతున్న పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గేదెలకు డివార్మింగ్, గొర్రెలకు నట్టల నివారణ ,మశూచి వ్యాధులు, గేదెలకు గర్భకోశ వ్యాధులకు,అనారోగ్యంగా పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు.వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకొని పాల దిగుబడిని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి అన్సారీ,మాజీ సర్పంచ్ రావి రాంబాబురెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రోడ్డు సేఫ్టీపై అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు2026 సందర్భంగా రోడ్ సేఫ్టీ రూల్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం వాక్‌థాన్ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ వాక్‌థాన్‌లో సుమారు 200 మంది కళాశాల విద్యార్థులు, 50 మంది వాహనదా రులు పాల్గొననున్నారు. మున్సిపల్ హై స్కూల్ నుంచి పాత బస్ స్టాండ్ సెంటర్ వరకు ఈ వాక్‌థాన్ నిర్వహించబడు తుంది.రహదారి నిబంధనలు పాటించడం, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడ దనే అంశాలపై రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి తెలిపారు.

## వెలుగు కార్యాలయంలో ఈ-నారీ, సిఆర్పీలకు శిక్షణ



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి మండల డిఆర్ డి ఏ వెలుగు కార్యాలయంలో ఈ నారీ లకు సిఆర్పి లకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఏపిఎమ్ గోపినాథ్ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘ సభ్యులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమా లు మరియు రుణాలు మరింత చేరువచేసి పారదర్శకం లావాదేవీలు జరుపుటకు సిఆర్పి వ్యవస్థను ఏర్పాటు చేయటం జరిగిందని తెలియజేశారు. శిక్షణ తీసుకున్నటువంటి ఈనారీలు సీఆర్పీలు రాబోవు ఆరు నెలల పాటు వారి వారి పరిధిలో వారికి కేటాయించిన పది స్వయం సహాయక సంఘాల సభ్యులతో మమేకమై , నిర్ణీత షెడ్యూల్ తేదీల ప్రకారం సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల పట్ల డ్వాక్రా గ్రూపు ఆర్థిక లావాదేవీల పట్ల పుస్తక నిర్వహణ పట్ల పూర్తి అవగాహన కల్పించే విధంగా పనిచేయాలని తెలియజేశారు. అదేవిధంగా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా అమలవుతున్నటువంటి వివిధ కాంపోనెంట్లు అయిన మానవాభివృద్ధి కార్యక్రమాలు జెండర్, మహిళా రైతు గ్రూపుల నిర్వహణ మొదలగు కార్యక్రమాలు పై అవగాహన కల్పించడం జరిగింది.

## సెయింట్ ఆన్స్‌లో రహదారి భద్రతపై అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో గురువారం రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా కళాశాల జాతీయ సేవా విభాగం (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ వై. లక్ష్మణరావు తెలిపారు. సదస్సుకు బాపట్ల జిల్లా ఆర్.టి.ఒ టి.కె. పరంధామరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. చీరాల మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ బి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. షాడోస్ సేవా సంస్థ ప్రతినిధి రాజా సాల్మన్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు.డాక్టర్ నరేంద్ర వాహన ప్రమాదాల్లో గాయపడిన వారికి సి.పి.ఆర్ చేయు విధానాన్ని వివరించారు. అనంతరం ఆర్.టి.ఒ పరంధామరెడ్డి విద్యార్థులతో రహదారి భద్రత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి. రమణమూర్తి, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా. డి. జ్యోతి స్వరూప్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల కడుపు కొడుతున్న ఉపాధి చట్టం కొత్త జీఓ



సంతనూతలపాడు., మేజర్ న్యూస్:ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త జీఓ పేదల కడుపు కొడుతున్నదని సీపీఎం నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు అన్నారు .గురువారం మండల కెంద్ర మైన సంతనూతలపాడులో పచ్చాకు కూలీలతో ఆయన మాట్లాడారు.ఈ సంధర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం గ్రామీణ పేదల కోసం వచ్చిన అతి కొద్ది చట్టాల్లో ఉపాధి హామీ చట్టం ఒకటని , ఆ చట్టం బాగా అమలు జరిగిన చోట పేదల వలసలు తగ్గాయని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని, భూస్వామ్య వర్గాలతో పేదలకు బేరమాడే శక్తి వచ్చిందని అన్నారు. తద్వారా భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుండా కొంత నిలబెట్టగలిగిందని తెలిపారు. ఈ చట్టం యొక్క ప్రాధాన్యతను భారతదేశంలో అనేకమంది ఆర్థికవేత్తలు, మేధావులు కొనియా డారన్నారు. ప్రపంచ బ్యాంకు సైతం ప్రశంసించిందంటే ఆ చట్టం యొక్క ప్రాధాన్యత విదితమవుతుందన్నారు.గ్రామీణ పేదలకు పని లేని సమయంలో పని చూయించి పస్తుల నుంచి కాపాడడానికి ఉపాధి హామీ చట్టం దోహదపడిందని తెలిపారు. కొత్త జీవో చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని అమలు చేయాలని, లేకుంటే పేదలు మళ్లీ వలస బాట పడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపియం నాయకులు బంకా సుబ్బారావు వి వసంత్ ఎన్ మాలతి బంకా పద్మ ఎస్కే నాగూర్ భీ ఎస్కే మస్తాన్ భీ ,కే బుజ్జి స్థానిక కూలీలు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన గౌస్

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని వి.కొప్పెరప్పాడుఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి,జాతీయస్థాయి,ప్రతిభ పోటీలలో పాల్గొంటూ ఎప్పటికప్పుడు తమ ప్రతిభను చాటుతూనే ఉంటారు.గురువారం ప్రకాశం జిల్లా స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో జరిగిన స్పెల్ బి పోటీలలో ఎస్కే.గౌస్ మూడవ స్థానాన్ని పొందారు.సంబంధిత అధికారులు ప్రశంస పత్రాన్ని,మేమేంటోను గౌస్ కు అందజేశారు.స్థానిక పాఠశాలలోని అధ్యాపక బృందం గౌస్ కు అభినందనలు తెలియజేసింది.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ప్రతినిధిగా దమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఇంటికి క్లోరినేషన్ చేసిన నీటి సరఫరా

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఇంటికి నీటిని క్లోరినేషన్ చేసి తాగునీటిని అందిస్తున్నట్లు ఏ ఈ అలవలపాటి హనుమాన్ బాబు తెలిపారు. మండలం లోని బృందావనం తండా గ్రామపంచాయతీ పరిధిలోని బృందావనం తండా గ్రామంలో వాటర్ ట్యాంకు ఇన్ లైన్ క్లోరినేషన్ సిస్టం బిగించారు. దీనివలన ప్రతి ఇంటికి క్లోరినేషన్ ద్వారా నీటి సరఫరా అవుతుంది . బృందావనం తాండ గ్రామంలో 100% కుళాయిలు ఇవ్వడం జరిగింది . దీనికి అయ్యే ఖర్చు 20000 మాత్రమేనని ఆయన తెలిపారు. ముండ్లమూరు మండలంలో మొదటగా బృందావనం తండాలో చేపట్టడం జరిగిందని . దీనిని ప్రతి గ్రామపంచాయతీ వారు సందర్శించి అనుసరించవలసిందిగా ఎ. ఈ హనుమాన్ బాబు కోరారు.



## శివలక్ష్మికి నివాళులర్పించిన తూనుగుంట్ల

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి,తమిళనాడు రాష్ట్ర గవర్నర్ గా పనిచేసిన స్వర్గీయ డాక్టర్ కొణిజేటి రోశయ్య అర్ధాంగి శివలక్ష్మి కి రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘాల మాజీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా ఘనంగా నివాళులర్పించారు.ఈనెల 12వ తేదీ ఆమె మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే.ఈనేపద్యంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా హైదరాబాద్ లోని రోశయ్య ఇంటి వద్దకు ఈరోజు చేరుకుని,ఆమె మృతి చెంది 11వ రోజు అయిన గురువారం ఆమె చిత్రపటం కు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఆమె కుటుంబ సభ్యులను సాయిబాబా పరామర్శించారు.

## నేడు రెవెన్యూ డివిజన్ తొలి సమావేశం



అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకిలో శుక్రవారం రెవిన్యూ డివిజన్ తొలి సమావేశం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం వద్ద జరుగుతుందని తహసీల్దార్జీ. శ్రీచరణ్ తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరిగే ఈ సమావేశంకు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం కొన్ని రకాల అధికారాలను వివిధ స్థాయిల్లోని అధికారులకు బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చారు. తదనుగుణంగా అద్దంకి, దర్శి నియోజకవర్గాల్లోని పది మండలాల్లో పనిచేస్తున్న తహసీల్దార్లు, ఉపతహసీల్దార్లు, ఆర్ ఐ లు, వీఆర్వోలు, ఇతర రెవిన్యూ సిబ్బంది ఈ సమావేశానికి హాజరవుతారని చెప్పారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల



## ప్రభుత్వాసుపత్రిలో నిర్మాణాలు పరిశీలించిన మంత్రి డాక్టర్ స్వామి



కొండపి, మేజర్ న్యూస్: కొండపిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న భవనాల నిర్మాణ పనులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు నూతన భవనాలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖను గాలికొదిలి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి స్వామి తెలియజేశారు.

# ఎన్టీఆర్ ఆశయాలే తెదేపా బాట

### అధినేత చంద్రబాబుపై నమ్మకంతో ప్రజల మద్దతు

### తెదేపా భావజాల శిక్షణలో ఎమ్మెల్యేలు దామచర్ల, ఏలూరి

సూర్యప్రతినిధి, ఒంగోలు

పేదల సంక్షేమం, తెలుగు జాతి గౌరవం కోసం ఎన్టీఆర్ చూపిన బాటలోనే టిడిపి ముందుకు సాగుతోందని, ఆయన ఆశయాలే తెలుగుదేశం పార్టీ మార్గదర్శకమని ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ఏలూరి సాంబశివరావులు అన్నారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాల సాధనకే పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. విలువలు, శ్రామికుల కృషి, సామాన్యుడి ఆకాంక్షలను ప్రతిబింబించే ప్రజా ఉద్యమమే, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం, భావజాలం, చరిత్రపై విస్తృతంగా వివరించారు. పసుపు జెండా శుభసంపదలకు ప్రతీక అని, పార్టీ గుర్తులైన గుడిసె, నాగలి, చక్రం రైతు,శ్రామికుల కృషిని సూచిస్తాయని, సైకిల్ సామాన్యుడి పురోగతికి, ఆశయ సాధనకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని కేవలం రాజకీయ పార్టీగా కాకుండా తెలుగు ఆత్మగౌరవ ఉద్యమంగా ప్రారంభించారని గుర్తు చేశారు. అప్పటివరకు ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమైన రాజకీయాల్లో అట్టడుగు వర్గాలు, వృత్తి నిపుణులు, విద్యావేత్తలకు నాయకత్వ అవకాశాలు





కల్పించింది టిడిపేనని స్పష్టం చేశారు. జీఎంసీ బాలయోగి, కింజరపు ఎర్రన్నాయుడు వంటి నాయకులతో పాటు కెసిఆర్, రేవంత్‌రెడ్డి వంటి అనేక మంది నాయకులు టిడిపి వేదికపైనే ఎదిగి తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1982లో ఎన్టీఆర్ చేపట్టిన చైతన్య రథయాత్ర తెలుగు రాష్ట్ర రాజకీయ చరిత్రలో కీలక మలుపుగానిలిచిందన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతం కూలీలు, రైతులు, మహిళలు, వెనుకబడిన వర్గాల ఆశయాలను కేంద్రంగా చేసుకున్న ప్రజా తాత్వికతగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ప్రాంతీయ అభివృద్ధితో పాటు జాతీయ బాధ్యతను సమన్వయం చేసే పార్టీగా టిడిపి ప్రత్యేక గుర్తింపును సాధించిందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు దారి చూపే నాయకత్వాన్ని అందించడంలో టిడిపి ముందుందని, సమాజ సేవకు అంకితభావంతో పని చేసే క్యాడర్ పార్టీకి బలమని అన్నారు. ప్రభుత్వంపై వైసిపి దుష్ప్రచారాన్ని ఖండిస్తూ కూటమి అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణలో పార్టీ నేతలు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నేరం: సిడిపిఓ ఎలిజిబెత్ రాణి



కొరిశపాడు, మేజర్‌న్యూస్ : 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేయటం చట్ట విరుద్ధమని, వివాహం చేసి దోషులుగా తేలితే రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా లక్ష జరిమానా విధించవచ్చని కొన్ని సందర్భాల్లో రెండు అమలవుతాయని సిడిపిఓ ఎలిజిబెత్ రాణి తెలిపారు. బాల్యవివాహం చట్టరీత్యా నేరం అను వాల్‌పోస్టర్‌ను స్థానిక కొరిశపాడులోని సిడిపిఓ ప్రాజెక్టు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల పిల్లల విద్య ఆరోగ్యం మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు సూపర్వైజర్లు కే రమాదేవి పద్మజ ఇందిర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి: పిడి శ్రీనివాసులు



నాగులుప్పలపాడు : గ్రామానికి ఒక ఎంఎస్ఎంఈ యూనిట్, పీఎంఎఫ్ఎంఈ యూనిట్ లేదా పీఎంఈజీపీ యూనిట్ ఏర్పాటు లక్ష్యంగా పని చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్.శ్రీనివాసులు తెలిపారు. గురువారం వెలుగు కార్యాలయంలో చదువుకున్న నిరుద్యోగులు, ఉన్నత చదువులు చదివిన స్వయం సహాయక సంఘాల మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహన నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వయం సహాయక పథకాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో తేళ్ల రవికుమార్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ సరస్వతీ ధనలక్ష్మమ్మ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ డి,నరేంద్ర డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌కు స్పందన నామమాత్రం

### గుర్తించిన అనధికారిక లేఅవుట్‌లు 388

### వచ్చిన దరఖాస్తులు 214, ఆమోదించినవి 141

### ఒఎంసికి వచ్చిన ఆదాయం రూ.3.38 కోట్లు

### నేటితో ముగియనున్న ఎల్ఆర్ఎస్ గడువు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్)కు ఒంగోలు నగరంలో స్పందన నామమాత్రంగా కనిపించింది. ఈ పథకం ద్వారా నగరపాలక సంస్థకు సుమారు రూ.30కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఎల్ఆర్ఎస్‌కు ప్రభుత్వం ఇచ్చిన గడువు నేటితో ముగుస్తుంది. ఇప్పటి వరకు ఈ స్కీం కింద నగరపాలక సంస్థకు కేవలం రూ.3.38కోట్లు మాత్రమే ఆదాయం వచ్చింది. ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం గత ఏడాది జూలై నెల 26వ తేదిన జీఓ జారీ చేసింది.ఆ గడువు నేటితో ముగియనున్న నేపథ్యంలో, మరలా ఈ స్కీంను పొడగిస్తారా..? లేదా..? అనేది ప్రభుత్వం నుంచి ఇంకా స్పష్టమైన ఆదేశాలు వెలువడలేదు. ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో గురువారం నాటికి ఈ స్కీం పరిస్థితిని పరిశీలిస్తే...

**388 అనధికారిక లేఅవుట్లు గుర్తింపు**

ఒంగో నగర పరిధిలో 388 అనధికారిక లేఅవుట్లు ఉన్నట్లు కార్పొరేషన్ అధికారులు గుర్తించారు. అందులో 214 మంది క్రమ బద్ధీకరించుకునేందుకు ముందుకు రాగా అందులో 141 లేఅవుట్లను అధికారులు ఆమోదించారు. ఇంకా 174 మంది అస్సలు దరఖాస్తులే చేసుకోలేదు. ఈ లేఅవుట్లు ఎవరివనేది కూడా కొన్ని చోట్ల అధికారులు గుర్తించలేని పరిస్థితి నెలకొని ఉన్నట్లు సమాచారం.

**వేలల్లో వ్యక్తిగత ప్లాట్లు**

అధికారులు గుర్తించిన 388 అనధికారిక లేఅవుట్లు విస్తీర్ణం సుమారు 2706 ఎకరాలు ఉంది. అందులో సుమారు 27,858 ప్లాట్లు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. ఈ అనధికారిక లే అవుట్లల్లో ప్లాట్లు కొన్న వేల



మందిలో ఇప్పటి వరకు 614 మంది మాత్రమే ఎల్ఎస్-ఎస్ ద్వారా వారి ప్లాట్లను రెగ్యులర్ చేసుకునేందుకు ముందుకు వచ్చారు. అందులో కేవలం 141 మంది దరఖాస్తులు మాత్రమే ఆమోదించబడ్డాయి. మొత్తంగా ఈ స్కీం ద్వారా కార్పొరేషన్‌కు వచ్చిన ఆదాయం కేవలం రూ.3.38కోట్లు.

**ప్లాట్లు కొన్నవారి నెత్తిన అదనపు భారం**

లే అవుట్ వేసిన వారు ప్లాట్లుగా విభజించి ప్రజలకు విక్రయిస్తున్నారు. ఇందులో అప్రూవల్ లే అవుట్ల ప్లాట్లు కొన్న వారు నిశ్చింతగా ఉన్నప్పటికీ అనధికారిక లే అవుట్లలో ప్లాట్లు కొన్న వారికి కొత్త తిప్పలు వచ్చి పడుతున్నాయి. అనధికారిక లే అవుట్‌లో వారి ప్లాట్లను క్రమ బద్ధీకరించుకోవడానికి వ్యక్తిగత వెసులుబాటు ఉంది. అయితే ప్లాటు కొన్న వారే ఫీజు భారం మోయాల్సి ఉంటుంది. ప్రాంతాల వారీగా ఉన్న భూమి విలువను బట్టి ప్లాట్లకు రెగ్యులరైజేషన్ ఫీజు ఉంటుంది. ఒక్కో ప్లాటుకు సుమారు రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు రెగ్యులరైజేషన్‌కు ఖర్చు అవుతోందని సమాచారం. ఈలెక్కన రూ.10లక్షలు పెట్టి అనధికారిక లే అవుట్‌లో ప్లాటు కొన్న వారు దాని రెగ్యులర్ చేసుకోవడానికి అదనంగా మరలా కార్పొరేషన్‌కు కొన్ని లక్షలు ఫీజుల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.

**బోలెడంత ఆదాయం కోల్పోయిన కార్పొరేషన్**

కార్పొరేషన్ అప్రువల్ లేకుండా ఉన్న లే అవుట్లకు కార్పొరేషన్ ద్వారా తాగునీటి సదుపాయం ఉండదు. కరెంటు వసతి కూడా కల్పించరు. ప్రభుత్వ పరంగా రోడ్లు, కాల్వలు వేయరు. ఈ క్రమంలో అనధికారిక లే అవుట్‌లో ప్లాట్లు కొన్న వారే వారి ప్లాట్లను రెగ్యులర్ చేయించుకోవాల్సిన పరిస్థితి అనివార్యం అవుతోంది. అధికారులు చెబుతున్నట్లు నగరంలో 27,858 అనధికారిక ప్లాట్లు అనధికారిక లే అవుట్లలో ఉన్నాయని నివేదిక తయారు చేశారు. వీరిలో సగం మంది ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం వ్యక్తిగతంగా క్రమ బద్ధీకరించుకునేందుకు ముందుకు వచ్చినా ఒంగోలు కార్పొరేషన్‌కు బోలెడంత ఆదాయం వచ్చేది. అయితే ఎల్ఆర్ఎస్ గడువు నేటితో ముగియనుండటంతో ఈ స్కీం ద్వారా ఇప్పటి వరకు వచ్చిన రూ.3.38కోట్లతోనే కార్పొరేషన్ సరిపెట్టుకోవాల్సి వస్తుంది. ఈనేపథ్యంలో ప్రభుత్వం ఈ స్కీంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే విషయం మీద అధికారులు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.


**కనిపిస్తున్న అధికారుల లోపం**

ఎల్ఆర్ఎస్ ద్వారా కనీసం రూ.30 కోట్లు అయినా ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేసిన ప్పటికీ అధికాస్త కేవలం రూ. 3.38 కోట్ల వద్ద ఆగిపోయింది. అయితే ఈ స్కీం మీద మొదట నుంచి ప్రణాళికాబద్ధంగా టౌన్‌ప్లానింగ్ అధికారులు ముందుకు వెళ్లి ఉండి ఉంటే కార్పొరేషన్‌కు ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చేదని పలువురు భావిస్తున్నారు. ఎల్ఆర్ఎస్‌కు ప్రభుత్వం దాదాపు ఆరు మాసాల పాటు గడువు ఇచ్చింది. అయితే అధికారులు కేవలం చివరి నెలరోజులు మాత్రమే కాస్త హడావిడి చేశారు. ఇంకాస్త గట్టిగా అనధికారిక లేఅవుట్ల మీద చర్యలకు ఉపక్రమించి ఉండి ఉంటే కార్పొరేషన్‌కు చాలా వరకు ఆదాయం వచ్చేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అనధికారిక లే అవుట్ల విషయంలో చర్యలకు దూకుడుగా వ్యవహరించకపోవడం, విస్తృతంగా ప్రచారం నిర్వహించకపోవడం అధికారుల లోపంగా కనిపిస్తోంది.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన ఎస్‌టియు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఎస్ టి యు రూపొందించిన పదవ తరగతి బుల్లెట్ స్టడీ మెటీరియల్ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ వారు పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల లో మంచి మార్కులతో 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి రూపొందించిన బుల్లెట్ స్టడీ మెటీరియల్ ను ఎస్ టి యు మార్కాపురం జిల్లా శాఖ అధ్యక్షులు టీ.కే. ప్రసాద్ సహకారంతో వెలిగండ్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ దొడ్డా తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కే రాజ మండల అధ్యక్షులు గోపవరపు శ్రీనివాసులు రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. శేషయ్య, ఆర్థిక కార్యదర్శి మడతల రామకృష్ణారెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ మొగల్లూరు ప్రధానోపాధ్యాయులు పెన్నా వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ బృందం, జడ్.పి.హెచ్.ఎస్ వెలిగండ్ల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె గౌస్య బేగం ఆ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బృందం, ఇమ్మడి చెరువు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు వారి ఉపాధ్యాయ బృందం, జెడ్ పి హెచ్ ఎస్ పిఎన్ వరం ప్రధానోపాధ్యాయులు అబ్రహం వారి ఉపాధ్యాయ బృందం, కే ఏ ఎం హై స్కూల్ గుడిపాటి పల్లి ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి వారి ఉపాధ్యాయ బృందం ఎస్ టి యు నాయకులు నారాయణరెడ్డి, చేతల వెంకట్రామయ్య, దేవి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ద్వారశిల మధు, కిషోర్, కొలికి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ దొడ్డ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మార్చి నందు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో ముఖ్యమైన అంశాలతో తయారుచేసిన ఈ బుల్లెట్ మెటీరియల్ ఉపయోగకరంగా ఉంటుందని, 2026 పబ్లిక్ పరీక్షలలో మండలం నందలి పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో 100% ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఈ క్రమంలో ఎస్ టి యు మండల అధ్యక్షులు గోపవరపు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉపయోగార్థమై సబ్జెక్టు నిపుణులతో మెటీరియల్ ను తయారు చేయించాము.



## రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ప్రధానోపాధ్యాయులు సుగుణమణి అన్నారు. కర్లపాలెం యాజలి పాఠశాలకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై జాగృతి ఫౌండేషన్ విజయవాడ ఎల్ఈడి తెరపై వాహనంపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రోడ్డు భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్ను సకాలంలో ఆన్లైన్ ద్వారా చెల్లింపును సద్వినియోగపర్చుకోవాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పంచాయితీ పరిధిలో ఉన్న ప్రతి ఇంటి పన్నును ఇకపై ఆన్లైన్ ద్వారా సులభంగా చెల్లించుకోవాలని నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణ పంచాయితీ కార్యక్రమం ద్వారా https://swarnapnachayatapcfss`in వెబ్ సైట్ లో లాగిన్ అయ్యి ఇంటి నుంచే మీ యొక్క ఇంటి పన్ను చెల్లించే సౌకర్యం ఉందన్నారు. ఈ విధానంతో సమయం, ఆదా కావడంతో పాటు కార్యాలయాలకు రావలసిన అవసరం ఉండదని ఆయన చెప్పారు. ఇంటి పన్ను చెల్లించిన వెంటనే రసీదు పొందవచ్చు అన్నారు. ప్రజలు గమనించి పంచాయితీ అధికారులకు సహరించి సమయానికి పన్ను చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.



## మృతదేహం వెలికితీత

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామ ప్రమాదవశాత్తు మిక్కిలి శరత్ బాబు గ్రామంలోని క్రిష్ట కాలువలో బుధవారం జారిపడిన ఘటన తెలిసిందే. బాపట్ల అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా అగ్నిమాక అధికారి కే . వినయ్ సూచనలు మేరకు రెస్క్యూ బోటు ద్వారా రెస్క్యూ టీం బృందాలను కాలువ వద్దకు పిలిపించి రెండు రోజులు గాలింపు చర్యలు చేపట్టారు గురువారం మృతదేహాన్ని కాలువ నుండి వెలికి తీసి పోలీసులకు అప్పగించడం జరిగింది. ఈ రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందిని గ్రామ ప్రజలు మరియు బాపట్ల జిల్లా అగ్నిమాపక అధికారి కే.వినయ్ అభినందించారు.

## పభుత్వం రుణాలను సద్వినియోగం చేసుకోవాలి




బల్లికురవ, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలోని పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వం తమకు అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ కుటుంబ ఆర్థిక ప్రగతిని ఇనుమడింప చేసుకునేందుకు ఎప్పటికప్పుడు వినూత్న పథకాలను ప్రవేశపెడు తుందని ఏపీఎం రాజారావు అన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం రెండవ రోజు జరిగిన మండల మహిళా ఈ నారి సిఆర్పి వివో ఏ ల శిక్షణ సమావేశంలో మాట్లాడారు. నిధుల సద్వినియోగంతో పాటు రుణాలు అందుకు ఒటున్న అన్ని విభాగాలలోనూ ఎప్పటికప్పుడు తమ ఆర్థిక ప్రగతిని బేరీజు వేసుకోవాలన్నారు. నిధుల నిర్వహణలో అవకతవక్కలకు అవకాశం లేకుండా సభ్యులందరికీ అవగాహన సంఘం ప్రగతికి దోహదం చేస్తుందన్నారు. అనెక్సర్ 2ఫార్మెట్ లో ఉన్న పొదుపు సంఘాల సంబంధిత అంశాల గురించి, సమావేశాలు నిర్వహణ, గ్రూపు పుస్తకాలు నిర్వహణ, సమావేశంలో జరిగిన లావాదేవీలు దగ్గర అంశాల గురించి వివరించారు. సమావేశాలకు ఎంతమంది హాజరైంది, ముఖ నమోదు, జియో ట్యాగింగ్ ,పొదుపు వివరాలు, తాము చెల్లించింది ఎంత, నిల్వ ఉన్న నిధులు ఎన్ని, కొనసాగే సభ్యులకు ప్రత్యేకంగా వివరించారు. కార్యక్రమంలో సీసీ లులు పేరయ్య,డేవిడ్,ప్రమీల సిబ్బంది పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై అవగాహన



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండల పరిధిలోని నాగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంకొల్లు సీఐ వై.వి రమణయ్య, శక్తి బృందం ఎస్ఐ ఎ.హరిబాబులు శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యాప్ ఉపయోగపడుతుందని వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు, మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని, రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియాలో ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని చెప్తూనే హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112 కు సమస్య వచ్చినప్పుడు కాల్ చేసిన ఎడల వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫోక్సో చట్టంపై అనగా చిన్న పిల్లలపై లైంగిక వేధింపుల చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిసి కే. సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేది నుండి 31 వ తేది వరకు నిర్వహింపబడుతున్న పశు ఆరోగ్య శిబిరాలు గురువారం తూర్పు బాపట్ల గ్రామంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో గౌరవ తాత జయప్రకాశ్ నారాయణ రాష్ట్రకల్లుగీత కార్మికుల సంఘం నాయకులు,కందుల బాలకోటేశ్వరరావు. ఐ.ా ఇన్ చార్జి, తూర్పు బాపట్ల నక్కా జయశీల రావు పాల్గొన్నారు. అలాగే పశు వైద్యాధికారి డా. సాహిత్య పశు వైద్యశాల జమ్ములపాలెం పశు సంవర్ధకశాఖ తరువున ఉన్న వివిధ స్కీములు గురించి రైతు సోదరులకు తెలియజేశారు ఇందులో భాగంగా పశుకిసాన్ క్రెడిట్ కార్డు పశు భీమా పథకం ఉచిత నట్టల నివారణ కార్యక్రమాలగురించి తెలిపారు. అనంతరం పోస్టరు ఆవిష్కరించారు. ఈ శిభిరంలో మొత్తంగా 60 పైగా గేదెలకు,దూడలకు నట్టల నివారణ, పునరుత్పత్తికి సంబంధించి గేదెలను పరీక్షించినారు. ఈ కార్యక్రమంలో ఖ.కుమారి జీఎం, కె బిపాలం ,గ్రామీణ పశు వైద్యశాల LA ch. బెనర్జీ AHA సంధ్యారాణి తూర్పుబాపట్ల గోపాల మిత్ర ఈశ్వర్ పాల్గొన్నారు.



## బస్సుకు తప్పిన ప్రమాదం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శుక్రవారం తృటిలో ఆర్టీసీ బస్సు కు పెను ప్రమాదం తప్పింది. చీరాల నుంచి విజయవాడకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు అదుపుతప్పి డ్రైనేజీ కాల్వలోకి దూసుకుపోయింది. ఈ క్రమంలో బస్సు ముందు చక్రం కాల్వలో చిక్కుకోగా, సమీపంలోని విద్యుత్ స్తంభాన్ని తాకింది. అప్రమత్తమైన బస్సు డ్రైవర్ బస్సును అక్కడికక్కడే నిలుపుదల చేయడం తో పెను ప్రమాదమే తప్పింది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 10 మంది ప్రయాణికులు ఉండగా, అదృష్ట వశాత్తు ఎవరికీ గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అప్రమత్తమై ప్రయాణికులను సురక్షితంగా మరో బస్సులో గమ్యస్థానాలకు పంపించారు. ఈ ఘటనతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నప్పటికీ, పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## నేడు రోటరీ క్లబ్ఆధ్వర్యంలో ఉచిత వ్యాక్సినేషన్



పర్చూరు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు రోడ్డు లోని బి.వి.ఆర్ రోటరీ భవనంలో శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ వారి ఆధ్వర్యంలో 9సం నుండి 14 సం లోపు బాలికలకు గర్భాశయం ద్వారం దగ్గర వచ్చే. క్యాన్సర్ నివారణకు ఉచితముగా సుమారు 602 బాలికలకు వ్యాక్సిన్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.



## చీరాలలో అభివృద్ధి పనుల పరిశీలన

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు చీరాల మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు పరిశీలించారు. 14వ వార్డు గొల్లపాలెం వాటర్ ట్యాంక్ సమీపంలోతో పాటు 15వ, 19వ వార్డుల్లో చేపడుతున్న డ్రైనేజీ మరియు రోడ్డు అభివృద్ధి పనులకు అయన కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ చుక్కా నాగలక్ష్మి, 15వ వార్డు ప్రతినిధి దాసరి రామకృష్ణ, మున్సిపల్ డీఈఈ రఘురామ్, ఏఈ రవికుమార్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం అమినిటీస్ సెక్రటరీ, స్థానిక వార్డు నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేయాలి: తూనుగుంట్ల



భట్టిప్రోలు, మెజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా కోరారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ వేమూరు గ్రామంలోని ఎన్టీఆర్ పురవేదిక వద్ద శుక్రవారం ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 2 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వేమూరు లోని ఎన్టీఆర్ పురవేదిక వద్ద ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరం,సేవా కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాల వేదిక,భద్రతా ఏర్పాట్లు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలను వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పరిశీలించారన్నారు. కార్యక్రమాలు క్రమబద్ధంగా,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే వేమూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు,గ్రామాల్లో కూడా నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని సాయిబాబా కోరారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

# దేవాలయాల అధికారులు, పాలకవర్గాలతో ఎస్పీ సమావేశం

సూర్యప్రతినిధి, బాపట్ల



బాపట్ల జిల్లాలోని దేవాలయాల అధికారులు మరియు కార్యవర్గ సభ్యులతో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని దేవాలయాల్లో తక్షణమే భద్రతా పరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా ప్రతి దేవాలయంలో సీసీ కెమెరాలు కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో దేవాదాయ అధికారులు, ఆలయ కార్యవర్గ సభ్యులు మరియు పోలీసు అధికారులతో కలిసి ఆలయాల రక్షణపై ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, దేవాలయాల రక్షణపై తాము ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలో దేవాదాయ శాఖ పరిధిలో 1,039 దేవాలయాలు ఉన్నాయని, వీటితో పాటు అనేక ప్రైవేట్ ఆలయాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. వాటన్నింటిలో తక్షణమే భద్రతా పరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆలయ ప్రాంగణాల్లో, ప్రవేశ మార్గాల్లో మరియు హుండీల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అవి రాత్రి పూట కూడా పనిచేసేలా మోషన్ సెన్సార్ సౌకర్యం కలిగి ఉండాలని తెలిపారు. కనీసం 90 రోజుల బ్యాకప్ ఉండేలా చూసుకుంటూ, సంబంధిత ఈవోలు మరియు కార్యవర్గ సభ్యులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా వీటిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. దేవతామూర్తులకు అలంకరించే బంగారు ఆభరణాలు మరియు ఇతర విలు వైన వస్తువులను కార్యక్రమాల అనంతరం కార్యవర్గ సభ్యుల పర్యవేక్షణలో సురక్షితమైన లాకర్లలో భద్రపరచాలని సూ చించారు. ఇందుకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. అదేవి ధంగా, హుండీల రక్షణ విషయంలో అప్రమ త్తంగా ఉండాలని, హుండీలను కాంక్రీట్ చేసి బలంగా ఉండేలా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎస్పీతో పాటు జిల్లా దేవాదాయ శాఖ అధికారి జె.సూర్యప్రకాష్ రావు, బాపట్ల, చీరాల, రేపల్లె, సీసీఎస్ డీఎస్పీలు జి.రామాంజనేయులు, ఎండి.మోయిన్, ఏ. శ్రీనివాసరావు, పి.జగదీష్ నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, ఇతర పోలీస్ అధికారులు, జిల్లాలోని దేవాదాయ శాఖ అధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజలు అధికారులు అందరికీ కృషి చేయాలని దోనేపూడి సూపర్వైజర్ ఫజరున్నిసా అన్నారు. గురువారం చిన్నపులివర్రు అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలన పై తల్లులకు అవగాహన సదస్సును నిర్వహించారు. సమావేశంలో సూపర్వైర్ ఫజరున్నిసా మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల మానసిక ఎదుగుదల ఉన్నదన్నారు. అవయవాలు పెరుగుదల ఉండదు అన్నారు. ఎక్కడైతే ఎక్కువగా బాల్య వివాహాల జరుకుతాయో అట్టి ప్రదేశాలను గుర్తించి అవగాహన సదస్సు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. వందరోజుల ప్రచారాన్ని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్నారు. గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించి తల్లులకు అవగాహన కల్పించారన్నారు. బాడ్ టచ్ గుడ్ టచ్ గురించి వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.




## సాయిబాబా దేవస్థానం ఆధ్వర్యంలో అన్న ప్రసాదం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి యున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం ఆధ్వర్యంలో పేదలకు గురువారం అన్న ప్రసాద వితరణ జరిపినట్లు ఆలయ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో ప్రతి గురువారం 45 మందికి తక్కువ లేకుండా పేద వర్గాలకు, యాచకులకు అన్న ప్రసాదాన్ని అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సాయంత్రం అల్పాహారం క్రింద మరో 45 మందికి అల్పాహారం వసతి కల్పించినట్లు రమేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బట్టు రమేష్ బాబు,బూర్లె కిరణ్ కుమార్, మెంట సాంబశివరావు, మద్దుల నారాయణ,బొలిశెట్టి సునీల్ కుమార్, తూనుగుంట్ల మల్లికార్జునరావు(చినబాబు) పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వితరణ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, సర్జికల్ బ్లేడ్లు, హైడ్రోజన్ పెరాక్సైడ్ పలు రకాల కట్లు కట్టుటకు ఉపయోగించే మందులు శిఖరం కోటయ్య అందించారు. ఈ సందర్భంగా కోటయ్యను వైద్యశాల బృందం అభినందించారు. ప్రభుత్వ సహకారంతో పాటు దాతల సహకారం ఉంటే మరిన్ని సేవలు చేసేందుకు సిబ్బంది సిద్దంగా ఉన్నామని సిబ్బంది హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఎన్ఓ సుబ్బారావు, సి హెచ్ ఓ ఝాన్సీ రాణి, హెచ్ ఎస్ చిరంజీవి, హెచ్ వి ఉళ్లారాణి, మేల్ అసిస్టెంట్ మురళి పాల్గొన్నారు.

## తూనికలు కొలతలు శాఖ అధికారులు దాడులు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని పలు ప్రాంతాలలో గురువారం సాయంత్రం తూనికలు కొలతల శాఖ అధికారులు దాడులు చేశారు. పట్టణంలోని బస్టాండ్, పాత బస్టాండ్, భవాని సెంటర్ తదితర ప్రాంతాలలో ఈ దాడులు నిర్వహించారు. ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న, కాటాలకు ముద్రలు లేనివి మొత్తం ఐదు కేసులు నమోదు చేసి 20 వేల రూపాయల అపరాధ రుసుము విధించినట్లు ఆ శాఖ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వస్తువైనా ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు విక్రయాలు జరిపితే తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## అగ్గి తెగులుపై రైతులకు సూచనలు



చిన్నగంజాం, మేజర్ న్యూస్: చిన్నగంజాం మండలం కడవకుదురు లో బాపట్ల వ్యవసాయ పరిశోధనా కేంద్రం మరియు ఉప్పునీటి పరిశోధన కేంద్రం వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కడవకుదురు గ్రామంలో వరి, మినుము, వేరుశెనగ పైరును రైతులతో కలిసి, సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కామాక్షి మాట్లాడుతూ, వరి పైరు లో అగ్గి తెగులు గుర్తించామని, దీని నివారణ కొరకు ట్రై సైక్లోజేల్ 75% మందు ను గాని, లేక కాసుక మైసిన్ మూడు శాతం మందునుపిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. డాక్టర్ మధు వాణి మాట్లాడుతూ చౌడు నెలల్లో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి తెలియజేశారు. డాక్టర్ హరిత మాట్లాడుతూ వరిలో చౌడును తట్టుకునే వంగడాల రకాల గురించి రైతులకు తెలియజేశారు. డాక్టర్ కామాక్షి మాట్లాడుతూ శనగ పైరు లో ఎండు తెగులు మరియు వేరు కుళ్ళు తెగులు గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ హరిత, ఉప్పు నీటి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మధు వాణి, వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కామాక్షి, సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి, చిన్నగంజాం మండల వ్యవసాయ అధికారి ఆర్. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ సాద్ అభినందించిన అంజుమన్ కమిటీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 స్టేట్ క్రికెట్ టీం లో అంజుమన్ సెక్రటరీ అబ్దుల్ కరీం కుమారుడు అబ్దుల్ సాద్ ఉనైస్ ఎంపిక కావడం అభినందనీయమని .అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం జాని తెలిపారు. స్థానిక అంజుమన్ మసీదులో ఆవరణంలో గురువారం అబ్దుల్ సాద్ ను అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అంజుమన్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం జానీ మాట్లాడుతూ స్టేట్ అండర్ 14 క్రికెట్ టీం లో బాపట్ల పట్టణం ఇస్లాం పేటకు చెందిన విద్యార్థి అబ్దుల్ సాద్ స్థానం దక్కించుకోవడం పట్టణానికి గర్వకారణం అన్నారు. అబ్దుల్ సాబ్ చిన్ననాటి నుండి కోచింగ్ ఇస్తున్న కోచ్ సయ్యద్ అమీర్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో స్టేట్ టీంలో కూడా ప్రతిభను చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ బాజీవలి, సభ్యులు అబ్దుల్ సత్తార్, మౌలాలి, అబ్దుల్ మజీద్, మత పెద్దలు షంషీ ఆజం, సుభాని, తదితరులు పాల్గొన్నారు.


## ఈ- నారి పథకాన్ని గ్రూపు సభ్యులు సద్విని చేసుకోవాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈ- నారి పథకాన్ని డ్వాక్రా గ్రూప్ సభ్యులు సద్విని చేసుకునే అభివృద్ధి చెందాలని ఏపిఎం బొర్రా సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం వద్ద గురువారం జరిగిన ఈ నారి పథకం శిక్షణ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూపు సభ్యుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలను స్వయం సమృద్ధిగా మార్చటానికి ఈనారి అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది అని తెలిపారు. ఈ పథకంలో ఉత్సాహవంతులైన మహిళలకు సాంకేతిక, ఆర్థిక నిర్వహణపై శిక్షణ ఇచ్చి వారికి డిజిటల్ పరిజ్ఞానము, రుణాల నిర్వహణలో బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా వారికి అదనపు ఆదాయం, ఉపాధి అవకాశాలు కలిగి ఉంటారని తెలిపారు. ప్రతి పది సంఘాలకు ఒక ఈనారిని ఎంపిక చేసి వారికి శిక్షణ ఇచ్చి సంఘాల మధ్య సమన్వయం, డిజిటల్ సేవలు అందించేలా ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ క్రమంలో టంగుటూరు మండలంలోన180 మంది ఈనారీలు86 మంది సిఆర్ పీలకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా తొలుత టంగుటూరు బ్యాచ్ సీసీ కు సంబంధించి ఈనారి 48 మందికి సి ఆర్ పి లు 22 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సమైక్య అధ్యక్షురాలు గడ్డం కవిత, మండల సమాఖ్య కార్యదర్శి తొట్టింపూడి భవాని, సిసి నాటారు వెంకట్రావు, వివో ఏలు, సి ఆర్ పి లు పాల్గొన్నారు.



## లలితా త్రిపురసుందరి వార్షిక వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి ఆలయ వార్షిక పూజా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని శ్రీ విద్యా చైతన్య పీఠం పీఠాధిపతి భార్గవ్ తెలిపారు. కర్లపాలెం మండలం నల్లమోతువారి పాలెం గ్రామం జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ లలిత త్రిపుర సుందరి దేవాలయంలో అమ్మవారి 18వ ప్రతిష్ట వార్షికోత్సవ కార్యక్రమాలు పీఠాధిపతి భార్గవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, దాతల సహకారంతో నిర్వహిస్తున్నారు. అర్చక స్వామి భువనగిరి వెంకట శాస్త్రి పంచామృత అభిషేకాలు ,దొడ్డా వెంకట రామారావు ఇందిర దంపతులచే శ్రీ లలితా త్రిపుర సుందరి మహా చంద్ర మౌళేశ్వర స్వాముల కల్యాణ మహోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడా శ్రీనివాసరావు,బీసాబత్తుని నాగఅంజనేయులు , గుర్రాల వెంకట రామారావు, మాడా నరసింహారావు,సాంబిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సెమినార్ నిర్వహించిన ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజినీరింగ్ కాలేజ్ ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (IIC) ఆధ్వర్యంలో Intellectual property Rights (IPR) మౌలికాంశాలు అనే అంశంపై గురువారం అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించారు. ఈ సెమినార్‌ను గురువారం రిసెర్చ్ పార్క్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. మేధో సంపత్తి హక్కుల ప్రాధాన్యతను, ముఖ్యంగా అకడమిక్ పరిశోధన, ఆవిష్కరణలు ఉద్యమశీలతలో వాటి పాత్రను వివరిస్తూ ఈ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. చి. నాగరాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఈసీఈ విభాగం, బాపట్ల ఇంజినీరింగ్ కాలేజ్ వక్త గా పాల్గొన్నారు. ఆయన మేధో సంపత్తి హక్కుల ప్రాథమిక అంశాలు, రకాలూ, పేటెంట్ దాఖలు విధానం, ఆవిష్కరణలను విలువైన ఆస్తులుగా మార్చడంలో ప్రాధాన్యతను స్పష్టంగా వివరించారు. బోధనా అనుభవం కలిగిన అధ్యాపకులు డాక్టరల్ డిగ్రీ అభ్యసిస్తున్న అధ్యాపకులు ఈ సెమినార్‌లో చురుకుగా పాల్గొన్నారు. ప్రశ్నోత్తరాలు పరస్పర చర్చల ద్వారా పాల్గొన్నవారు. IPR పై మరింత అవగాహన పొందారు.

# మధుర పద్య పెన్నిధి మల్లవరపు జాన్

## ఘనంగా మధురకవి జాన్ మాస్టారు శతజయంతి వేడుకలు



చీమకుర్తి మేజర్‌న్యూస్ : మధుర పద్యానికి పెన్నిధిగా మల్లవరపు జాన్ కవి నిర్వహించిన పాత్ర చీమకుర్తి కి దేశవ్యాప్త ఖ్యాతిని తెచ్చిందని ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.జవహర్ పేర్కొన్నారు. మధుర కవి ,భాషాప్రవీణ మల్లవరపు జాన్ మాస్టారు శత జయంతి ఉత్సవాలు ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.జవహర్ అధ్యక్షతన చీమకుర్తి క్రిస్టియన్ పాలెం నందు, బడి కొష్టం సెంటర్ నందు గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, బాపట్ల వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మొదటగా మధురకవి మల్లవరపు జాన్ మాస్టర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం ఉచిత మెగా మెడికల్ క్యాంపు ప్రారంభించారు .క్యాంపులో పలు ప్రాంతాల నుండి వచ్చిన 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎంతోమంది పట్టణ, పురప్రజలు ఉచిత ఆరోగ్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణయ్య మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త చలువాది బదరీ నారాయణలు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో విజయ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సిహెచ్ మీనా, డాక్టర్ పాలపర్తి వినోద్ కుమార్, టి.యాని మేరీ ప్రశాంతి మరియు డాక్టర్ సిహెచ్ కార్తీక్ పాల్గొని వైద్య సేవలుఅందించారు.కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు జాన్ మాస్టర్ కవిత్వ విశిష్టతను, ఔన్నత్యాన్ని గూర్చి తెలియజేశారు. కార్యనిర్వాహకులు విజయ హాస్పిటల్ బాపట్ల మేనేజింగ్ డైరెక్టర్ పాలపర్తి మనోజ్ కుమార్ మాట్లాడుతూ మధురకవి జాన్ శత జయంతి వేడుకలు చీమకుర్తి లో ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జానుడి - సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ అధ్యక్షులు వై.విజయకుమార్, కార్యదర్శి నూకతోటి రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఈర్ల కృష్ణారావు, కౌన్సిలర్లు పాటిబండ్ల గంగయ్య, టి బాబురావు మరియు పట్టణపుర ప్రముఖులు అభిమానులు, శిష్యులు, సాహిత్యాభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ల పంపిణీ సిబ్బందికి అవగాహన

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పెన్షన్ పంపిణీ ఉద్యోగులకు అవగాహన సమావేశం నిర్వహించారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐవిఆర్ఎస్ కాల్స్ విధానంపై సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియదాసు మరియు జిఎస్డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పెన్షన్ పంపిణీ సమయంలో వచ్చే ఐవిఆర్ఎస్ కాల్స్‌కు ఎలా స్పందించాలి, లబ్ధిదారుల వివరాలను ఏ విధంగా ధృవీకరించాలి అనే అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.పెన్షన్ పంపిణీలో ఎటువంటి తప్పులకు తావులేకుండా జాగ్రత్తలు వహించాలి. సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలి. నిర్ణీత సమయంలోగా పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టత ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు: ఎస్ఐ



పంగులూరు, మేజర్‌న్యూస్: బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జే పంగులూరు ఎస్సై వినోద్ బాబు అన్నారు. మండలంలోని రేణింగవరంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న తాగుబోతులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆయా ప్రదేశాల్లో మద్యం గ్లాసులను, మందు బాటిల్లను తీయించి ఆ ప్రాంతాన్ని వారిచేత శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై వినోద్ బాబు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు. మద్య మత్తులో ప్రమాదానికి గురై మీ కుటుంబానికి తీరని అన్యాయం చేయొద్దని హెచ్చరించారు. మరోసారి బహిరంగ ప్రదేశాల్లో మద్యం చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వినోద్ బాబు హెచ్చరించారు.

## నేడు బ్లడ్ డొనేషన్ డ్రైవ్ జయప్రదం చేయండి

**– సొసైటీచైర్మన్ వెంకటరెడ్డి –**



సిఎస్ పురం, మేజర్‌న్యూస్:టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు,ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్,జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించే బ్లడ్ డొనేషన్ డ్రైవ్ జయప్రదం చేయాలని మండల పిఏసిఎస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి కోరారు.ఈసందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆపద సమయంలో ప్రాణదాతలుగా ఉంటామని మండలంలో ఆసక్తి కలిగిన టిడిపి కూటమి అభిమానులు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే ఉగ్ర అధ్వర్యంలో జరిగే రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ను విజయవంతం చేయాలని సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి తెలిపారు.

## 13 గ్యాస్ సిలిండర్లు పట్టివేత

జరుగుమల్లి మేజర్ న్యూస్ మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయ సమీపంలో అక్రమంగా అనాధికారికంగా అధిక ధరలకు గ్యాస్ సిలిండర్లు అమ్మకాలు చేపడుతున్నట్లు అజ్ఞాత వ్యక్తులు సమాచారం అందించడంతో ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ కే కాశి వారి వద్ద నుంచి 13 సిలిండలు స్వాధీనం చేసుకుని పట్టుబడిన సిలిండలను కొండేపి గ్యాస్ కంపెనీకి తరలించినట్లు ఆయన తెలిపారు వీరిపై కేసు నమోదు చేసి నట్లు ఆయన తెలిపారు.

## ఏటీఎం, మోడల్ అమలు ద్వారా రైతులకు నిరంతర ఆదాయం

టంగుటూరు మేజర్‌న్యూస్: ఏటియం, మోడల్‌ను రైతులు అమలు చేయడం ద్వారా రైతులు నిరంతర ఆదాయము పొందవచ్చునని ఆంధ్రప్రదేశ్ రైతు సాధికారిక సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శుభాషి ని పేర్కొన్నారు. మండలంలోని ఎం, నిడమలూరు గ్రామంలో గురువారం జిల్లాస్థాయిలో ట్రైనీ ఐ,సి, ర్, పి లకు ఐదు రోజుల శిక్షణలో భాగంగా మూడవరోజు క్షేత్ర సందర్శన మండలంలోని ఎం, నిడమలూ రు గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెనగ పంటలో అంతర పంటలుగా ఆవాలు, ప్రొద్దు తిరుగుడు వంటి పంటలను సాగు చేయడం ద్వారా పచ్చ పురుగు సమస్యను సహజముగా నియంత్రవచ్చని తెలిపారు. ఏ,టి, యం, మోడల్ అమలు చేయడం ద్వారా రైతులు నిరంతర ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి డి, యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఒక్క పంటపైనే ఆధారపడకుండా పలు పంటలు కలిపి సాగు చేయడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించి అధిక లాభాలు పొందవచ్చును రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి, పి, యం, సిబ్బంది, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు, ట్రైనీ ఐ, సి, ఆర్, పి లు, రైతులు పాల్గొన్నారు.



## లారీ దగ్ధం: రూ.20 లక్షలు ఆస్తి నష్టం

దర్శి, మేజర్‌న్యూస్:మండలం లోని తూర్పు చౌటపాలెంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ లారీ అగ్నికి ఆహుతయింది. వివరాల్లోకి వెళితే చౌటపాలెం లో ఓ రైతు తన పొలంలో పండిన వరి కోసేందుకు వరి కోత మిషన్ ను తీసుకువచ్చారు. లారీ పైనుండి వరికోత మిషన్ ను పొలంలో దించి లారీను పక్కన పార్కింగ్ చేసే సమయంలో ఈ సంఘటన జరిగినట్లు స్థానికులు చెప్పుకుంటున్నారు. అకస్మాత్తుగా జరిగిన ఈ సంఘటనతో లారీలో మంటలు ఎగిసిపడ్డాయి, స్థానికులు వెంటనే ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించడంతో, ఫైర్ సిబ్బంది హుటాహుటీన చౌటపాలెం చేరుకొని మంటలను అదుపు చేశారు. ఫైర్ ఇంజన్ వచ్చే సమయానికే లారీ దాదాపు పూర్తిగా దగ్ధమైంది. అకస్మాత్తుగా మంటలు చెలరేగి లారీ దగ్ధమవడంతో సుమారు 20 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని లారీ డ్రైవర్ వాపోతున్నాడు. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

సిఎస్ పురం, మేజర్ న్యూస్:జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా గురువారం సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండలస్థాయి వ్యాసరచన, చర్చ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీలో సిఎస్ పురం హైస్కూలుకు చెందిన బి.పుష్ప మొదటిస్థానం, అరివేముల హైస్కూలుకు చెందిన బి.స్రవంతి రెండవస్థానం, కెజిబివి విద్యార్థిని కె.పూజ మూడవస్థానంలో రాణించి బహుమతులు అందుకున్నారు. అదే విధంగా చర్చావేదికలో సిఎస్‌పురం హైస్కూలు విద్యార్థి యం.రాహేలు మొదటి స్థానం, అరివేముల హైస్కూలు విద్యార్థి ఇ.మల్లీశ్వరి రెండవస్థానం, కెజిబివి విద్యార్థిని జి.హిమమహేశ్వరి మూడవ స్థానంలో రాణించి బహు మతులు అందుకోగా విద్యార్థులను పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసాబేగం, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై చర్యలు: ఎస్ఐ



హనుమంతునిపాడు మేజర్‌న్యూస్ : స్థానిక మండలం లోని హనుమంతునిపాడు నందు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కాళీ బాటిల్స్ గుర్తించి పంచాయతీ కార్మికులు మరియు స్థానిక ప్రజల సహకారంతో బహిరంగ మద్యపాన స్థలాలను శుభ్రం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై గారు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు అనంతరంసామాజిక దురాచారాలపై వారికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీసులు పాల్గొన్నారు.

## హాజీపురం సచివాలయాన్ని సందర్శించిన ఎంపిడివో

హనుమంతునిపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం సచివాలయంను గురువారం ఆకస్మిక తనిఖీ చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి రంగ సుబ్బరాయుడు ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ అధికారులు సమయపాలన నిర్వహించాలని గ్రామంలో పెండింగ్లో ఉన్న సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు అనంతరం రికార్డులను పరిశీలించి తగుచూచనలు ఇచ్చారు మరియు శానిటేషన్ పై రివ్యూ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.